నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 10-5-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:215 పేజీలు:6 వెల: రూ.1/-

కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ

హైదరాబాద్, మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామ న్నారు. శంకరమ్మ కుటుంబం రాష్ట్రానికి చేసిన త్యాగం కాంగ్రెస్ పార్టీ మరవదని మంత్రి తెలిపారు. గురువారం శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాకు చెందిన వందలాది మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఉత్సాహంగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అబద్ధాలు ప్రచారం చేసుకుని గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. మోదీ దిగజారి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యలు చేశారు. అదాని కాంగ్రెస్ మనిషి అన్నట్లు మోదీ మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇండియా కూటమి కేంద్రంలో, అధికారంలోకి వస్తుందన్న సమాచారంతోనే మోదీ భయంతో మాట్లాడుతున్నారన్నారు

కశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

-మోస్ట్‌వాంటెడ్ టెర్రరిస్టు సహా మరో ఇద్దరు ఉగ్రవాదులు మృతి

శ్రీనగర్ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : కశ్మీర్ లోని కుల్గామ్ జిల్లాలో బుధవారం రాత్రి భద్రతా బలగాలు, టెర్రరిస్టులకు మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మోస్ట్‌వాంటెడ్ టెర్రరిస్టు సహా మరో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. దక్షిణ కశ్మీర్ కుల్గామ్ లోని రెడ్‌వానీ పయీస్ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి భద్రతా దళాలు చేపట్టిన గాలింపు మంగళవారం వరకు కొనసాగింది. ఈ సమయంలో ముగ్గురు ఉగ్రవాదులు ఎదురుపడగా, ఇరు వర్గాల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది.కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతులు వాంటెడ్ టెర్రరిస్ట్ బాసిత్ అహ్మద్‌దార్, లష్కరే తోయిబాకి చెందిన మోడిన్ గుల్జార్, ఫహీమ్ అహ్మద్ బాబా గా గుర్తించారు. వీరంతా 18 మందిని హత్య చేశారని, అలాంటి ముష్కరులను ఎన్‌కౌంటర్ చేయడం, తమకు పెద్ద విజయమని భద్రతా బలగాలు చెప్పాయి. మే4న పూంచ్ జిల్లాలో భద్రత బలగాలను లక్ష్యంగా చేసుకున్న దాడుల్లో భారత వైమానిక దళ అధికారి మరణించిన సంగతి తెలిసిందే

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మవిభూషణ్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి

హైదరాబాద్, మే 9 : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మెగాస్టార్ చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నాడు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గురువారం 'పద్మ' పురస్కారాల ప్రదానోత్సవం జరుగుతుంది. ఈ ఏడాది జనవరి 25న ప్రకటించిన 132 మందికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేస్తున్నారు. అయితే నేడు పద్మ విభూషణ్ అవార్డులను ప్రదానం చేయగా.. టాలీవుడ్ అగ్ర నటుడు మెగాస్టార్ చిరంజీవి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నాడు. సినీ రంగంలో చిరంజీవి చేసిన సేవలకుగాను ఈ అవార్డు వరించింది. ఇక ఈ వేడుకలో చిరంజీవి భార్య సురేఖతో పాటు తనయుడు రామ్ చరణ్, కోడలు ఉపసాన ఉన్నారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది.

తెలంగాణలో 10 స్థానాల్లో గెలుస్తాం-అమిత్ షా

-రాహుల్ కు, మోదీకి పోటీ
-రాహుల్ గ్యారంటీలకు, -మోడీ గ్యారంటీలకు మధ్య వార్
-బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ లను నమ్మొద్దు
-భువనగిరి ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

భువనగిరి, మే 9 : జిహాద్ కు, అభివృద్ధికి మధ్య జరుగనున్న ఎన్నికలు ఇవని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని పిలుపు ఇచ్చారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. ఈ ఎన్నికలు రాహుల్, మోదీకి మధ్య, కుటుంబ పాలనకు, భారతీయ కుటుంబానికి మధ్య పోటీ జరుగుతుందని చెప్పారు. భువనగిరి లోక్‌సభ బీజేపీ ఎంపీ అభ్యర్థి బూరనర్సయ్య గౌడ్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ? రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీ వర్సెస్ మోడీ గ్యారంటీ మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు.

ఈ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు దేశ వ్యాప్తంగా మోడీ నామస్మరణ వినిపిస్తోందన్నారు. ఇప్పటికే బీజేపీ 200స్థానాలకు మించి గెలిచిపోయిందని అమిత్ షా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన మాట వినాలని అంటూ ఈ సారి తాము పది కంటే ఎక్కువ సీట్లు తెలంగాణాలో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో డబుల్ డిజిట్ స్కోర్ తో దేశంలో 400సీట్లకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని.. ఆ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకడం లేదని ఎద్దేవా చేశారు.

అబద్ధాలతో ఎన్నికలు గెలవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందన్నారు. మోడీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని అవాస్తవాలు చెబుతున్నారని ఫైర్ అయ్యారు. ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇస్తామని మరో సారి క్లారిటీ ఇచ్చారు.తెలంగాణాలో రాహుల్ గాంధీ గ్యారంటీలు చెల్లే పరిస్థితి లేదని.. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు కాలేదని గుర్తు చేశారు. రైతులకు ఏటా రూ.15వేలు ఆర్థిక సాయం అమలు చేయలేదని సీరియస్ అయ్యారు. రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం నెరవేర్చలేదన్నారు. బీజేపీకి 400 సీట్లు రావాలా.. వద్దా.. మోడీని మూడో సారి ప్రధానిని చేయాలా వద్దా అని ప్రశ్నించారు.భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీకి సన్నిహితుడని, రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తే కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్నారంటూ మండిపడ్డారు అమిత్ షా.. మోదీ 10ఏళ్లుగా పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్నా రిజర్వేషన్లు తొలగించలేదనే విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో 10కంటే ఎక్కువ సీట్లు బీజేపీకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగించి.. ఆ రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకి ఇస్తామని మరోసారి చెప్పారు..

ప్రధాని మోదీ చెప్పిందే చేస్తారని, చేసేది చెబుతారని కేంద్ర హోంమంత్రి చెప్పారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి తెలియనిది ఏందంటే భువనగిరి నుంచి కాశ్మీర్ కోసం ప్రాణాలు ఇచ్చే యువత ఉన్నారని అంటూ మోదీ 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్ మనది అని తేలిపోయిందన్నారు.. ఇక దేశంలో నక్సలిజం రూపుమాపి దేశాన్ని సురక్షితం చేసిన ఏకైక ప్రధాని మోదీనేనంటూ ప్రశంసించారు..

ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒక్కటే అని, వాటిని నమ్మవద్దని ఓటర్లను కోరారు.. హైదరాబాద్ విమోచన దినం జరుపకుండా అడ్డుకున్నారని, సీఏఏకి వ్యతిరేకంగా మాట్లాడరంటూ ధ్వజమెత్తారు.. రామమందిరం ఏర్పాటును వ్యతిరేకించిన పార్టీలు అవి అంటూ అమిత్ షా మండిపడ్డారు..

భువనగిరి టెక్స్ టైల్స్ పరిశ్రమ ఏర్పాటుకు మోదీ కృషి చేశారని అంటూ ఉపాధి కల్పనలో కేంద్రం అనేక పనులు చేసిందన్నారు. భువనగిరిలో ఎయిమ్స్ ఏర్పాటుతో పేదల పక్షాన మోదీ నిలిచారని చెప్పారు. సూర్యాపేట నుండి సిద్ధిపేట వరకు జాతీయ రహదారి ఏర్పాటు పూర్తిగా అయిందని అమిత్ షా చెప్పారు.. బీఆర్ఎస్ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణలో దోపిడీ జరిగిందని ఆరోపించారు.

హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని బిజెపి ప్రయత్నిస్తోంది

-కాంగ్రెస్ నేతలు డిల్లీకి గులామ్ గిరీ చేస్తున్నారు
-బిఆర్ఎస్ మాజీ మంత్రి, కెటిఆర్

హైదరాబాద్ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్):హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని బిజెపి ప్రయత్నిస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి, కెటిఆర్ అన్నారు. చిన్న పనుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. హైదరాబాద్ కేంద్ర పాలిక ప్రాంతమైతే అభివృద్ధి ఆగిపోందని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ నేతలు డిల్లీకి గులామ్ గిరీ చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు అగ్రవర్ణాల్లో పేదల రిజర్వేషన్ల రద్దుకు కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని తొలగించాలని మోడీ ప్రభుత్వం కుట్ర అన్నారు. బిజెపితో పోరాడే పరిస్థితి కాంగ్రెస్ కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రస్ ప్రభుత్వాలను బిజెపి పడగొట్టిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని కూడా పడగొట్టాలని చేశారని ఆయన తెలిపారు. మా ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించిందన్నారు. తెలంగాణలో బిజెపి ఆటలు సాగలేదని పేర్కొన్నారు. రాష్ట్రాల్లో ప్రాంతీయ శక్తులు బలంగా ఉండాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఆరు నెలల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించే పరిస్థితి వస్తోందని ఆయన పేర్కొన్నారు. మోడీతో పోరాటం రాహుల్ గాంధీ వల్ల కాదని కెటిఆర్ తెలిపారు.

వారికి 15 నిమిషాలు ఐతే.. మాకు 15 సెకండ్లు చాలు..

-అక్బరుద్దీన్ ఓవైసీకి నవ్ నీత్ రాణా హెచ్చరిక

హైదరాబాద్ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మజ్లీస్ పార్టీ నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ 2013లో చేసిన వ్యాఖ్యానానికి బిజెపి నాయకురాలు నవ్ నీత్ రాణ్ కౌంటర్ ఇచ్చారు. అప్పట్లో అక్బరుద్దీన్ పోలీసులను 15 నిమిషాల పాటు తప్పించితే 100 కోట్ల మంది హిందువులకు తమ తడాకా ఏమిటో రుచి చూపిస్తామని అన్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయనకు 15 నిమిషాలు సరిపోతాయేమో కానీ మాకు 15 సెకండ్లు చాలు ముస్లింల అంతు చూడడానికి అన్నారు.నవ్ నీత్ రాణా ప్రస్తుతం లోక్ సభకు బిజెపి టికెట్ పైన పోటీ చేస్తున్నారు. బిజెపి అభ్యర్థి మాధవీ లత తరఫున ఆమె హైదరాబాద్ లో ప్రచారం చేస్తున్న సందర్భంగా ఈ హెచ్చరిక చేశారు. మాధవీ లత ప్రస్తుత ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ మీద పోటీచేస్తోంది. నవ్ నీత్ రాణా తన ప్రచారంలో మాధవీలతను 'సివంగి'అని శ్లాఘించారు. ఆమె హైదరాబాద్ ను పాకిస్థాన్ గా మార్చకుండా ఆపగలుగుతుందని, రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడుతుందని అన్నారు.

మందుబాబులకు తెలంగాణ ప్రభుత్వం షాక్.. రెండు రోజులు మందు బంద్

హైదరాబాద్ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : మందుబాబులకు తెలంగాణ ప్రభుత్వం షాకిచ్చింది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రెండు రోజులు డ్రై డేగా ప్రకటించింది. మే 11వ తేదీన సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం 48 గంటల డ్రై డేగా ప్రకటించింది. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. కౌంటింగ్ పూర్తయ్యే వరకు మద్యం దుకాణాలు తెరుచుకోవు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే మైనార్టీలకు మేలు: మల్లు రవి

-మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్
-మరోసారి ఆదరిస్తే అభివృద్ధికి మరింత కృషి చేస్తాం
-నాగర్‌కర్నూల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి

మహబూబ్‌నగర్, మే 9 :దేశంలో మైనార్టీలకు అండగా ఉంటూ.. వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి అన్నారు. ఇవ్వాల (గురువారం) జిల్లా కేంద్రంలోని మైనార్టీ హాల్‌లో సాయంత్రం జరిగిన ఓ సమావేశంలో మాట్లాడుతూ.. మైనార్టీల రిజర్వేషన్ ఉండాలన్నా.. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నా దేశంలో శాంతిభద్రతలు నిలబడాలన్నా.. కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

అందుకోసం మైనార్టీలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని మల్లు రవి కోరారు. వారి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేందుకు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోందన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాల్లో ఇప్పటికే కొన్ని అమలు చేశామని మల్లు రవి చెప్పారు. ఎన్నికల అనంతరం రైతులు, నిరుద్యోగులు, మహిళలు, పేదలకు ఉపయోగపడే మరిన్ని పథకాలు తీసుకు వస్తామని, నిరుపేదలకు అండగా ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు.

రిజర్వేషన్లను నిలబెట్టుకునేందుకు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు.

కుల గణన చేస్తాం.. ప్రతి మహిళకు లక్ష ఇస్తాం -రాహుల్ గాంధీ

నర్సాపూర్, వరంగల్, మే 9 : తాము దేశంలోని పేదలందరి జాబితాను తయారు చేస్తామని.. ప్రతి పేద కుటుంబం నుంచి ఓ మహిళను ఎంచుకొని.. ఆ మహిళకు ఏడాదికి రూ.1 లక్ష జమ చేస్తామన్నారు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. అంటే నెలకు రూ.8500 వస్తాయన్నారు. దీంతో పేదల జీవితాలు మారిపోతాయని పేర్కొన్నారు. ఈ పథకంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ జంప్ అవుతుందని జోస్యం చెప్పారు. ప్రధాని మోదీ ఈ పదేళ్లలో ఎంత అయితే కోటీశ్వరులకు ఇచ్చారో తాము అంతేమొత్తాన్ని పేదలకు పంచుతామని తెలిపారు.

నర్సాపూర్‌లో నేడు జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ? కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తుందని హామీ ఇచ్చారు. వివిధ వర్గాలు ఎంతనో తేలితే అప్పుడు అసలైన రాజకీయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు.

రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయన్నారు. స్వాతంత్ర్యం, రాజ్యాంగం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, బయటపారేస్తామని అంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగానికి ముందు దేశంలో పేదలకు ఎలాంటి హక్కులు లేకుండా ఉండేదన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలు, దళితుల హక్కులను రాజ్యాంగం రక్షిస్తోందని పేర్కొన్నారు.

రెండు సిద్ధాంతాల మధ్య ప్రస్తుత ఎన్నికలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని? మరెవరినీ రాజ్యాంగాన్ని రద్దు చేయనీయదని హామీ ఇచ్చారు. మీకు దక్కిన హక్కు రాజ్యాంగం వల్ల వచ్చిందనని సభకు వచ్చినవారిని ఉద్దేశించి అన్నారు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ రాజ్యాంగం ద్వారా వచ్చినవే అన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థను పెంచి పోషిస్తున్నారన్నారు. రిజర్వేషన్లను తొలగించేందుకు మోదీ ప్రైవేటైజేషన్ చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో కేవలం 2 శాతం ఉన్న వాళ్ల చేతిలో సంపద ఉందన్నారు. ప్రధాని మోదీ దేశంలోని విమానాశ్రయాలను, పోర్టులను అదానీపరం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటే మేం 50 శాతానికి పైగా పెంచుతామని చెబుతున్నామన్నారు. తన పదేళ్ల కాలంలో మోదీ 25 మందిని బ్రిలియనీర్లుగా తయారు చేశారన్నారు.

అదానీ కోసమే దేశంలో పెద్ద నోట్లను నరేంద్ర మోడీ రద్దు చేశారంటూ రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. .. దేశంలో బడుగు బలహీనవర్గాలు, పేదలందరికీ భారత రాజ్యాంగం రక్షణ కల్పిస్తోందని తెలిపారు. రాజ్యాంగం ఏర్పాటు కాకముందే పేదలు, అట్టడుగువర్గాల వారికి హక్కు ఉండేవి కాదని, వారందరికీ రాజ్యాంగమే హక్కులను కల్పించిందని అన్నారు. వాళ్లందరికీ అన్యాయం చేస్తూ.. నేడు బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని అంటోందని ప్రజలకు వివరించారు.

మోడీ పాలనలో ఆయన కొందరికే ప్రయోజనాలు అందించాలని చూస్తున్నారని ఆరోపించారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లు నిర్మూలించేకే బీజేపీ ప్రైవేటీకరణకు ఆజ్యం పోస్తోందని రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ముఖ్యంగా దళితులు, ఓబీసీలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

దేశ వ్యాప్తంగా 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఆగస్ట్ 15 నాటికి ఉద్యోగల భర్తీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత కోసం కొత్త పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. నరేంద్ర మోదీ పాలనలో అదానీ, అబానీలకు మాత్రమే లాభం జరిగిందని ధ్వజమెత్తారు. అదానీ కోసమే నోట్ల రద్దు చేశారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కోటీశ్వరులకు రుణ మాఫీ చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ఏది ఏమైనా జూన్ 4న కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

మోదీ దేశంలోని యువతను నిరుద్యోగులుగా మార్చారని ఆరోపించారు. అదానీ కోసం పెద్ద నోట్ల రద్దు చేశారన్నారు. నరేంద్ర మోదీ రైతులను వేధించారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే మొదట చేసే పని రైతు రుణమాఫీ అని హామీ ఇచ్చారు. తెలంగాణలో పంద్రాగస్ట్‌లోగా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ మీ కోసం ప్రభుత్వం పని చేస్తోందని? ఢిల్లీలో తాను సైనికుడిలా పని చేస్తానన్నారు. ద్వేషపు బజారులో ప్రేమ దుకాణాన్ని తెరవడానికే తాము వచ్చామన్నారు.

మల్కాజిగిరిలో స్థానికుడికే ఓటేయండి - కెటిఆర్

హైదరాబాద్, మే 9 : కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలంటేకే కేసీఆర్ సైనికులు పార్లమెంట్‌లో ఉండాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న ఈటల రాజేందర్, సునీతా మహేందర్ రెడ్డి ఇద్దరూ పొలిటికల్ టూరిస్టులు అని, మే 13 తర్వాత మళ్లీ వారు కనబడరు అని పేర్కొన్నారు.

మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిది తాండూరు అని. వాస్తవానికి చేవెళ్ల సీటు అడిగితే బలవంతంగా రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరి సీటు కట్టబెట్టారన్నారు. . ఆమె కూడా బలవంతంగానే ప్రచారం చేస్తోందని, ఆమె ఓడిపోతే మళ్లీ తాండూరు వెళ్లాల్సిందేనన్నారు. . ఇక ఈటల రాజేందర్‌ది కూడా మల్కాజ్‌గిరి కాదని, . ఆయన హుజురాబాద్ వెళ్లిపోవాల్సిందేనే వెల్లడించారు.. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాత్రం లోకల్. ఉప్పల్‌లోనే ఉంటారని, మన మధ్యలోనే ఉండే వ్యక్తి అంటూ ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు.

ఐదు నెలల కింద మస్తు మాటలు చెప్పిండు రేవంత్ రెడ్డి. ఆడబిడ్డలకు స్కూటీలు, తులం బంగారం ఇస్తా అన్నాడు. రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తా అన్నాడు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కానీ ఏ ఒక్కటీ కూడా అమలు కాలేదు. ఐదు నెలల నుంచి చిల్లర మాటలు ఉద్దెర మాటలు మాట్లాడుతున్నాడు. తెలంగాణ పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది. సినిమాలో విలన్ డైలాగులు తప్ప ఒక్క మంచి పని చేయలేదు. కొత్త ఇండస్ట్రీలు వచ్చుడేమో కానీ.. ఉన్న ఇండస్ట్రీలు వెళ్లిపోతున్నాయి.

ఫార్మా సిటీని రద్దు చేశారు. ఇలా తెలివి తక్కువోళ్లకు అవకాశం ఇస్తే కరెంట్, ఉద్యోగాలు రావు. రియల్ ఎస్టేట్ ఢమాల్.. ఇచ్చిన గ్యారెంటీ నిలుపుకోలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీది అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటే.. ఇన్వర్టర్, జనరేటర్, క్యాండిల్ లైట్, టార్చ్ లైట్, పవర్ బ్యాంక్, ఛార్జింగ్ బల్బ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని అడుగుతున్నారు. కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ సాధించుకోవాలంటే పార్లమెంట్‌లో మనం శాసించే పరిస్థితి ఉండాలన్నారు.

కాంగ్రెస్ , బీజేపీ ఎంపీలు.. రాహుల్ గాంధీ, మోదీ చెప్పింది చేస్తారు. తెలంగాణ గురించి దమ్మున్న నాయకులే కొట్లాడుతారు. జూన్ 2వ తేదీ తర్వాత కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసి తన గుప్పిట్లో పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతం అయితే.. హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. ఒక్క చిన్న పని కూడా చేసుకునేందుకు అవకాశం ఉండదు. మోరీ, నాలా నిర్మించాలన్నా, రోడ్డు వేయాలన్నా ఢిల్లీకి పోయి అడగాలి. కేంద్ర పాలిత ప్రాంతం ప్రతిపాదనను అడ్డుకోవాలంటే గులాంబీ జెండా పార్లమెంట్‌లో ఎగరాలి. రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , మల్కాజ్గిరి ఎన్నికల ఇంచార్జ్ నందికంటి శ్రీధర్ , బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,హాజరయ్యారు. .. కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మల్కాజిగిరి యూత్,ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం

అమరావతి, మే 9 : రెండు తెలుగురాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది . ఈ నెల 13 న జరుగునున్న పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని సొంత ప్రాంతాలకు వెళ్లే వారి కోసం 22 రైళ్లకు అదనపు కోచ్‌ల ను ఏర్పాటు చేసింది . మే 10 నుంచి 14వ తేదీ వరకు ఆయా రైళ్లలో థర్డ్ ఏసీ , సెకెండ్ ఏసీ, స్లీపర్, చైర్‌కార్‌లలో అదనపు కోచ్‌లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ రాకేశ్ తెలిపారు. అదనపు కోచ్‌ల ఏర్పాటు వల్ల వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణికులకు కొంత ఉపశమనం కలగనుందని ఆయన వెల్లడించారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ముఖ్యంగా తెలంగాణలో అధికశాతం ఉన్న ఆంధ్రా ఓటర్లను సొంత ప్రాంతాలకు బస్ సౌకర్యాన్ని కల్పించేందుకు ఏపీఎస్ఆర్

రుచులకు లొంగితే ఆసుపత్రి పాలు కావడమే.. !

శారీరక ఆరోగ్యంతోనే మానసిక ఉల్లాసం సిద్ధిస్తుందని మనకు తెలుసు. శారీరక ఆరోగ్య సంరక్షణకు అనేక పద్ధతులను, జీవన విధానాలను అలవర్చుకుంటున్నాం. శారీరక వ్యాయామం, యోగాప్రాణాయామాలను నిత్య దినచర్యల్లో భాగం చేసుకుంటున్నాం. శారీరక మానసిక ఆరోగ్య సిద్ధికి మనం తీసుకునే ఆహారం కూడా ప్రధాన భూమికలను నిర్వహిస్తున్నాయని తెలుసు కోవాలి. నిత్యం పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో నిరాహార లేదా ఉపవాసాలను దీక్షగా పాటించడం కూడా అంత కన్న ఉత్తమం. మన ఆరోగ్య సౌభాగ్యాలను కాపాడాలనే సదుద్దేశంతో మన సనాతన ధర్మం దేవుడి పూజలో భాగంగా వారానికి కనీసం ఒక రోజు ఉపవాసం లేదా నిరాహార దీక్షలో ఉండేలా సూచించింది. బరువు పెరగడం, జీవనశైలి వ్యాధుల బారిన పడడానికి ప్రధాన కారణాలుగా విచక్షణ మరిచి తిండి తినడం, అదుపు తప్పి ఫాస్ట్ ఫుడ్స్ లేదా జంక్ ఫుడ్స్ తీసుకోవడం లాంటివి దోహదపడుతున్నాయని తెలుసుకోవాలి.

ఆహారపు అలవాట్లే ఆరోగ్య ప్రదాతలు:

బరువును అదుపులో పెట్టుకోవడం, కొవ్వును కరిగించడం, శారీరక ఆరోగ్యానికి పునాదులు వేయడం, ప్రమాదకర ఆహారపు అలవాట్లు లాంటి అంశాల పట్ల అవగాహన కల్పించడానికి మన కర్తవ్యం కావాలి. మూఢనమ్మకాలకు మంగళం పాడుతూ సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యాల పరిరక్షణకు వారానికి ఒక సారి నిరాహార లేదా ఉపవాసాలను పాటించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శరీర సానుకూలత (బాడీ పాసిటివిటి) సూత్రాలు, పరిమిత ఆహారం తీసుకునే నియమాలను పాటించడం మన జీవనశైలిలా భాగం చేసుకోవాలి. "అసబద్ధ ఆహారపు అలవాట్ల కట్టడితో నిన్ను నువ్వు కాపాడుకోవడం" అనబడే అంశాన్ని గుర్తుంచుకోవాలి. ఉపవాస దీక్షలతో పలు వ్యాధులు కట్టడి చేయబడి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ వేదిక ఉపయుక్తం అవుతున్నది.

ప్రతికూల ఆహార అలవాట్లు విషతుల్యం:

విచక్షణారహిత ఆహారపు అలవాట్లు విషతుల్యమని, మనం తీసుకునే ఆహారమే మనకు ఆరోగ్య ప్రదాతలని, కృత్రిమ అందాల వేటలలో అసంబద్ధ ఆహారపు అలవాట్ల చేసుకోవడం లాంటి విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలి. మనం తిన్న ఆహారం మనకు అవసర శక్తిని, చైతన్యాన్ని, పోషకాలను అందించాలి. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే, మన ఆరోగ్యం మన కంచంలోనే" అనే నినాదాలను నిత్యం స్మరణ చేసుకోవాలి. 'పరిపూర్ణ ఆరోగ్య సిద్ధికి పరిమిత సమతుల ఆహారం' అనే సూక్తిని సదా గుర్తుంచుకోవాలి. "నిన్ను నువ్వు ప్రేమించడం అంటే ఏం తినాలి, ఎంత తినాలి, ఎప్పుడు తినాలి, ఎప్పుడు మానాలి" అనే విషయాలను అర్థం చేసుకొని ఆచరించడమే. ఆహారపు అలవాట్లు అదుపు తప్పితే స్థూలకాయం, రోగాలకు ఆహ్వానం, సైజ్ పెరిగి ఆత్మన్యూనత లాంటి అనారోగ్యాలు మనల్ని ఆక్రమిస్తాయి. అసంబద్ధ ఆహారపు రుచులకు లొంగితే మన శరీరం అనారోగ్యాల బారిన పడుతుంది.

నిరాహార లేదా ఉపవాసాల ప్రయోజనాలు:

మన ఇంట్లో పిల్లలకు, యువతకు సరైన ఆహారపు అలవాట్లను అందించడం పెద్దల కనీస బాధ్యత. అసాధారణ, ప్రతికూల శరీర మార్పులకు పునాది మనం నిత్యం తీసుకునే ఆహారమే అని గమనిస్తూ నిరాహార లేదా ఉపవాస క్రమశిక్షణలు పాటిస్తూ మన ఆరోగ్య పరిరక్షణకు బాటలు వేసుకుందాం. క్రమశిక్షణతో ఉపవాసాలు పాటిస్తే గ్లూకోజ్ నియంత్రణ, ఇన్సులిన్ అదుపు, జీవక్రియ ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, బరువు అదుపు, దీర్ఘాయువు, మెదడు ఆరోగ్యం, వాపులు తగ్గడం, హార్మోన్ నియంత్రణ, బిపీ అదుపు, చెడు కొలెస్టరాల్ స్థాయి తగ్గుదల, ఒత్తిడి నియంత్రణ, వృద్ధాప్య నియంత్రణ, క్యాన్సర్ కట్టడి, సానుకూల జీర్ణ క్రియ, థైరాయిడ్ రుగ్మతల కట్టడి, సరళ సుస్థిర జీవన యాత్రలు లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ఎప్పుడూ తింటేనే కాదు ఉపవాసం ఉంటే కూడా ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకుందాం, పరిమిత మోతాదులో పోషకాహారం మాత్రమే తీసుకుం దాం.

క్రమం తప్పకుండా ఉపవాసాలు పాటిస్తూ మన శరీరానికి ఉపశమనం, విశ్రాంతులను బహుకరిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

మోడీ వల్లే సామాజిక న్యాయం.. కేంద్ర మంత్రి మురుగన్

మహబూబ్‌నగర్, మే 9 : సామాజిక న్యాయం మోదీ వల్లే సాధ్యమని, మోడీ తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని కేంద్ర ప్రసార, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి ఎల్.మురుగన్ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని భాజాపా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మోడీ వల్లే దేశంలో సామాజిక న్యాయంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుం దన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంలో 27 ఓబిసి, 12 ఎస్సీ, 10 మహిళా, 9 ఎస్టీ వర్గాల వారికి చోటు కల్పించడమే మోడీ సామాజిక న్యాయానికి నిదర్శనమని 12 మంది ఎస్సీ మంత్రులలో తాను ఒకరిని అని అన్నారు. ఈ ఎన్నికలలో భాజాపా 400 సీట్లు గెలిచి ముచ్చటగా మూడవసారి కూడా మోడీనే ప్రధానమంత్రి కావడం గ్యారెంటీ అని అన్నారు. మోడీ వల్లే నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో 2 వేల నాలుగు వందల కోట్ల రూపాయలతో ఆసియాలోనే అతి పెద్ద ఇండియాలోనే మొట్టమొదటిగా సోమశిల ఐకాన్, హైవే బ్రిడ్జి నిర్మాణం మంజూరి చేసి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.

మోడీ గొంతులో ఊపిరి వున్నంత వరకు రిజర్వేషన్లను తీయనీయడని, గత అసెంబ్లీ ఎన్నికలలో పేరేడ్ గ్రౌండ్‌లో మందకృష్ణ మాదిగతో కలిసి ఎస్సీ వర్గీకరణ హామీ, నిన్న వరంగల్ మీటింగ్‌లో రిజర్వేషన్లపై ఇచ్చిన క్లారిటీ, ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లలో కుదింపు చేయకుండా అగ్రవర్ణాల నిరుపేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ కల్పించడం, 2014లో రాష్ట్రపతిగా దళిత సామాజిక వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్‌తో పాటు నేడు ఆదివాసి మహిళ అయిన ముర్మును రాష్ట్రపతిగా ఈ దేశానికి అందిచడం మోడీ సామాజిక న్యాయానికి నిదర్శనం కాదా అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీయే రంగనాథ్ కమిషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీల రిజర్వేన్లను తొలగించాలని ప్రయత్నించారన్నారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా జోగులాంబ అమ్మవారి గుడిని అభివృద్ధి చేసిట్లుగానే ఉమామహేశ్వర దేవాలయాన్ని కూడా చేయుటకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.

30 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో పోతుగంటి రాములు నిస్వార్థంగా, సాదాసీదాగా జీవిస్తూ ప్రజలకు సేవలందిస్తూ వచ్చారని, ఆయన వారసుడైన పోతుగంటి భరత్ ప్రసాద్‌ను పార్లమెంట్ అభ్యర్థిగా పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే అలంపూర్, మున్నూర్ బూత్‌పూర్ హైవేలు, గద్వాల నుండి దోర్నకల్ రైల్వే లైన్‌లతో పాటు ఇక్కడ ఆయుర్వేద యూనివర్సిటిని మంజూరు చేయిస్తాడని హామీ ఇచ్చారు. మే 11న చివరి పార్లమెంట్ ప్రచారం ముగింపునకు వనపర్తికి కేంద్రమంత్రి అమిత్‌షా వస్తున్నారని, ఆ మీటింగ్‌కు భాజాపా శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంగ్యా నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ, రాష్ట్ర, జిల్లా నాయకులు నరేందర్ రావు, జగదీశ్వర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నాగరాజు, సైదులు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ముక్కాల రేణయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి, స్థానిక నాయకులు గోపాల్ యాదవ్, పత్యా నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రిజర్వేషన్ అంశాన్ని ముట్టుకోదు.. బ్రిటిష్ చట్టాలను మార్చే అవకాశం ఉంది

–మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు జోస్యం

న్యూ ఢిల్లీ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీలో తెలుగుదేశం పార్టీ – జనసేన– బీజేపీ కూటమి 145 సీట్లు సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు జోస్యం చెప్పారు. ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ రిజర్వేషన్ అంశాన్ని ముట్టుకోదని, బ్రిటిష్ చట్టాలను మార్చే అవకాశం ఉందని అన్నారు. రాజ్యాంగ సవరణ ఉంటుంది, అందులో రిజర్వేషన్ అంశం ఉండదని గోనె ప్రకాష్ రావు పేర్కొన్నారు.

జగన్ వై నాట్ 175 అన్నాడు.. అలాంటప్పుడు ఇతరులను వేరే చోటు నుంచి ఎందుకు పోటీకి నిలబెట్టారని ప్రశ్నించారు. పొత్తు వల్ల టీడీపీకి కొంత నష్టం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర అభివృద్ధి నేతృత్వంలో జరుగుతుందని చెప్పారు. బీజేపీ జగన్ ను వదిలేసిందని అంటే అతను ఈ ఎన్నికల్లో ఓడిపోతున్నాడని అర్థమని అన్నారు. జగన్ తన చెల్లి(షర్మిల)ని వదిలేసాడు, బాబాయిని చంపాడని విరుచుకుపడ్డారు. మంత్రి బొత్స సత్యనారాయణ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ మరణం తర్వాత జగన్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. సొంత చెల్లెను వదిలేసి జగన్ ఇతరులను చెల్లెలు అంటున్నాడని ఎద్దేవా చేశారు. బొత్స సత్యనారాయణను జగన్ తండ్రితో సమానం అంటున్నాడు జగన్ కు సిగ్గుందా అని ఎద్దేవా చేశారు. మంత్రి రోజా రాజశేఖర్ రెడ్డిని ఇష్టాను సారంగా తిట్టాలేదా అని ప్రశ్నించారు. దేశంలోనే ఏపీలోని వైసీపీ అవినీతి ప్రభుత్వమని అన్నారు. వందల కోట్ల రూపాయలు లిక్కర్, ఇసుక, మైనింగ్ లో సంపాదించారని విమర్శించారు. రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో అభివృద్ధి లేదు , ఒక్క రాజధాని లేదని మండిపడ్డారు.

కూటమి దరహాసం.. బెజవాడ రోడ్ షో సక్సెస్‌తో మోదీ హర్షాతిరేకాలు

అమరావతి, మే 9 :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థుల కోసం స్వయంగా ప్రధాని మోదీ రంగంలోకి దిగడంతో కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపించింది. ఎన్డీఏ త్రిమూర్తులు ఆనందంతో పరవశించిపోయారు. ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ తమ ట్వీట్లల్లో హర్షం వర్షం కురిపించారు. రాజకీయ చైతన్య వేదిక విజయవాడలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ తో కలిసి మోదీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఇందిరా గాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు ఈ రోడ్ షో కొనసాగింది. కిలో మీటర్నర కొనసాగిన రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అయిదు వేల మంది పోలీసులతో అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రోడ్ షో కోసం నగరంలో అధికారులు ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పాటు ప్రతి 50 మీటర్లకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. విజయవాడలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గత నెలలో సీఎం జగన్ రోడ్ షోను మించిన రీతిలో జన సమీకరణ జరిగింది. ఇక ఎన్డీయే రోడ్ షోలో పొత్తు గెలవాలి..జగన్ రెడ్డి పోవాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. దారి పొడవున మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ త్రయాన్ని చూడటానికి జనం బారులుతీరాలు. కాషాయ, పసుపు జెండాలు పట్టుకొని కూటమి గెలవాలంటూ నినాదాలు చేశారు.

బెజవాడ రోడ్ షోకి ప్రజలస్పందనకు మోదీ మైమరపిపోయారు. అద్భుతంగా ఎన్డీయే కూటమి బలాన్ని, వైసీపీ స్థితిని వివరిస్తూ ట్వీట్ చేశారు. మోదీ ట్వీట్ ఇప్పుడు పొలిటికల్ సర్కిల్ లో హాట్ టాపిక్ గా మారింది. విజయవాడలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ తో తాను పాల్గొన్న రోడ్ షో మరపురానిదని పేర్కొన్నారు. కొన్ని రోజులుగా తాను ఏపీలో పర్యటిస్తున్నానని ..ప్రజలు కూటమి అభ్యర్థులకు ఓట్లు వేస్తారనే విషయం అర్థమైందన్నారు. యువత, మహిళల మద్దతు ఎన్డీఏ కూటమికే ఉందని అభిప్రాయపడ్డారు. వైసీపీ పార్టీపై విమర్శలు గుప్పించారు. జూన్ 4 వైసీపీకి చివరి రోజని మోదీ జోస్యం చెప్పారు.

చంద్రన్న సంబంరం

మోదీ రోడ్ షో సక్సెస్ కావడం, చంద్రబాబు చలించిపోయారు. ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిజంగా ఇది మరపురాని రోడ్ షో అంటూ తన అనుభూతిని షేర్ చేశారు. ఏపీకి భరోసా ఇచ్చినందుకు మోదీకి ధన్యవాదాలు అంటూ ట్వీట్ చేశారు. మీరు, నేను, పవన్ కల్యాణ్ కలిసి పాల్గొన్న రోడ్ షోతో మా ప్రజల్లో, ముఖ్యంగా మహిళలు, యువతలో కొత్త ఆశాదీపం వెలిగించినట్టయిందన్నారు.

ఈ అనుభూతి మరిచిపోలేనిది: పవన్ కళ్యాణ్

పవన్ కల్యాణ్ కూడా రోడ్ షోపై ట్వీట్ చేశారు. ఏపీలో ఎన్నికల ప్రచారం కోసం విలువైన సమయాన్ని కేటాయించినందుకు మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ రోడ్ షో జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలంగా ఉండిపోతాయి. మీరు సంకల్పించిన వికసిత భారత్ కార్యాచరణ కోసం మేం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని పోస్ట్ పెట్టారు.

అనుమానాలకు తెర

ఏపీలో మూడు పార్టీలు జత కట్టినప్పటికి ఇప్పటి వరకు మూడు పార్టీలకు చెందిన అగ్రనాయకులు ఈవిధంగా ఒకే ప్రచారంలో పాల్గొనకపోవడంతో ప్రజల్లో ఈ కూటమిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బుధవారం రోడ్ షోతో అందరికి క్లారిటీ వచ్చింది. మరోవైపు వైసీపీకి జూన్4 చివరి రోజని ప్రధాని చేసిన ట్వీట్ పై అధికార పార్టీలో గుబులు మొదలైందనే భావన వ్యక్తమవుతోంది.

మంత్రి తుమ్మల సమక్షంలో.. కాంగ్రెస్‌లో చేరిన వాజేడు జెడ్పీటీసీ, ఎంపీపీ

వరంగల్, మే 9 :ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన జెడ్పీటీసీ తల్లడి పుష్పలత, ఎంపీపీ శ్యామల శారద గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో భద్రాచలం కేంద్రంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జెడ్పీటీసీ, ఎంపీపీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వీరితో పాటు పూసూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

వాజేడు మండలంలోని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అనుచరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని వాదనలు వినిపిస్తున్నాయి.

వీరి చేరికతో బీఆర్ఎస్ పార్టీకి భారీ నష్టం జరుగుతుందని వాదనలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ పథకాలను నిధులు విడుదల పై హైకోర్టులో వైసీపీ ప్రభుత్వానికి నిరాశ

అమరావతి మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : ప్రభుత్వ పథకాలను నిధులు విడుదల చేయాలంటూ ఏపీ హైకోరులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరోసారి నిరాశ ఎదురైంది. లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలకు కూడా నిధులు నిలిపివేయడం తగదని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. అయితే నిన్ననే ఈ అంశంపై విచారణ జరిగిందని హైకోర్టు చెప్పింది. బుధవారం దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై విచారణను గురువారానికి వాయిదా వేస్తూ హైకోర్టు నిర్ణయించింది.కాగా తాము పథకాలను ఆపి వేయలేదని, అత్యవసరంగా నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని మాత్రమే తాము వివరణ అడిగామని ఎన్నికల కమిషన్ న్యాయవాది వాదనలు వినిపించారు. జస్టిఫికేషన్ ఇచ్చి మరోసారి విజ్ఞప్తి చేయాలని ప్రభుత్వాన్ని నిన్న హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ రోజు (బుధవారం) లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది.కాగా ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వ పథకాలకు నిధులు నిలుపుదల చేయాలంటూ ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

తెలంగాణలో మరో 5 రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలో మరో 5 రోజుల పాటు వర్షాలు పడనున్నాయి. రేపటి నుంచి ఈ నెల 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో మోస్తర నుంచి భారీ వర్షం పడే సూచనలు ఉన్నాయని హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని చెప్పింది. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. అకాల వర్షాలతో రైతులకు భారీగా పంటనష్టం జరిగింది. ఇక, హైదరాబాద్ లో కుండపోత వాన పడింది. వర్షపు నీటితో రోడ్లన్నీ జలమయం కావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. మళ్లీ వానలు పడే ఛాన్స్ ఉండడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు

కోవిషీల్డ్ ఉపసంహరన సరే.. వ్యాక్సిన్ ను వేయించుకున్నవారి సంగతేమిటి..

న్యూఢిల్లీ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆస్ట్రా జెనెకా ఇటీవల కోవిషీల్&ఢ ఔషధాన్ని ఉపసంహరించుకుంది. కానీ ఇప్పటికే ఈ వ్యాక్సిన్ ను వేయించుకున్నవారి సంగతేమిటి? కోవిషీల్&ఢ ను భారత్ లో అమ్మారు. దాని వల్ల రక్తం గడ్డ కట్టడం వంటి సైడ్ ఎఫెక్ట్స్ కలుగుతాయని యూకె మీడియా రిపోర్టు చేసింది.గతంలో కోవిషీల్&ఢ తీసుకున్నవారు థ్రోంబోసిస్ తో కూడిన థ్రోంబోసైటోపెనియా సిండ్రమ్(టిటిఎస్) వంటి సైడ్ ఎఫెక్ట్ గురించి కంగారు పడుతున్నారు. దీనిపై ఆరోగ్య అధికారులను అడిగినప్పుడు వారు ఇచ్చిన సమాధానం ఏమిటంటే– ''కోవిషీల్&ఢ ను ఉపసంహరించుకోవాలని ఆస్ట్రా జెనెకా కంపెనీ భావించిందంటే దానికి తగిన కారణాలే ఉంటాయి. వ్యాక్సిన్ భద్రత, సమర్థత పై అనుమానాల కారణంగానే దానిని ఉపసంహరించుకుని ఉంటారు. ప్రజలు ఆందోళన చెందడంలో అర్థముంది. అయితే ఆరోగ్య అధికారులు, నిపుణుల మార్గదర్శకాలను నమ్మాల్సి ఉంటుంది. వారు డేటాను సంమార్థంగా పరిశీలిస్తారు" అని హైదరాబాద్ కేర్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ రాహుల్ అగర్వాల్ తెలిపారు.

దివంగత శ్రీ రఫీ అహ్మద్ కిద్వాయ్ ప్రైవేట్ పేపర్ సేకరణలను కొనుగోలు చేసిన నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ, మే 9:నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా (ఎన్ఏఐ) దివంగత శ్రీ రఫీ అహ్మద్ కిద్వాయ్ యొక్క ప్రైవేట్ పేపర్ సేకరణను కొనుగోలు చేసింది. ఇందులో పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పి.డి. టాండన్ వంటి ఇతర ప్రముఖ నాయకులతో శ్రీ కిద్వాయ్ జరిపిన విలువైన సంభాషణలు ఉన్నాయి. ఈ పత్రాలను వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఫైజ్ అహ్మద్ కిద్వాయ్ (ఐఏఎస్)చే ఎన్ఏఐ డీజీకి అందజేయబడ్డాయి. శ్రీ రఫీ అహ్మద్ కిద్వాయ్ సోదరుడు శ్రీ హుస్సేన్ కమిల్ కిద్వాయ్ కుమార్తె శ్రీమతి తజీన్ కిద్వాయ్, శ్రీమతి సారా మనాల్ కిద్వాయ్ సమక్షంలో వీటిని అందజేశారు.

నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా అనేది భారత ప్రభుత్వం యొక్క నాన్–కరెంట్ రికార్డ్ల సంరక్షకుడు మరియు పబ్లిక్ రికార్డ్ యాక్ట్ 1993 యొక్క నిబంధన ప్రకారం నిర్వాహకులు మరియు పరిశోధకుల ఉపయోగం కోసం వాటిని ట్రస్ట్‌లో ఉంచుతుంది. ప్రధాన ఆర్కైవల్ సంస్థగా.. నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా ఆర్కైవల్ స్పృహను మార్గనిర్దేశం చేయడంలో మరియు రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. పబ్లిక్ రికార్డుల యొక్క విస్తారమైన సేకరణతో పాటు, మన దేశానికి గణనీయమైన కృషి చేసిన అన్ని వర్గాల ప్రముఖ భారతీయుల ప్రైవేట్ పేపర్‌ల యొక్క గొప్ప మరియు ఎప్పటికప్పుడు పెరుగుతున్న సేకరణను ఎన్ఏఐ కలిగి ఉంది. శ్రీ రఫీ అహ్మద్ కిద్వాయ్ చురుకుదనం, తేజస్సు మరియు మనోజ్ఞతను కలిగి ఉన్న వ్యక్తి, అతను మన దేశ స్వాతంత్ర్యం కోసం తన నిరంతర ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారు. అన్ని రకాల మతతత్వం మరియు మూఢనమ్మకాలను తిప్పికొట్టాడంలో కీలకంగా వ్యవహరించారు. ఫిబ్రవరి 18, 1894న ఉత్తరప్రదేశ్‌లోని మసౌలిలో జన్మించారు. కిద్వాయ్ మధ్య తరగతి జమీందార్ కుటుంబం నుండి వచ్చారు. అతని రాజకీయ ప్రయాణం 1920లో ఖిలాఫత్ ఉద్యమం మరియు సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లేందుకు దారితీసింది. కిద్వాయ్ మోతీలాల్ నెహ్రూకు ప్రైవేట్ సెక్రటరీగా పనిచేశారు. తరువాత కాంగ్రెస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ మరియు యునైటెడ్ ప్రావిన్సెస్ కాంగ్రెస్ కమిటీలో ముఖ్యమైన పదవులను నిర్వహించారు. అతని రాజకీయ చతురత అతన్ని పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ మంత్రివర్గంలో మంత్రిగా చేసేందుకు దోహదం చేసింది. మంత్రివర్గంలో ఆయన రెవెన్యూ మరియు జైలు శాఖలను నిర్వహించాడు. స్వాతంత్ర్యానంతరం, అతను జవహర్‌లాల్ నెహ్రూ క్యాబినెట్‌లో భారతదేశ మొదటి కమ్యూనికేషన్స్ మంత్రిగా పనిచేశారు, "ఓన్ యువర్ టెలిఫోన్" సేవ మరియు నైట్ ఎయిర్ మెయిల్ వంటి కార్యక్రమాలను ప్రారంభించాడు. 1952లో అతను ఆహార అండ్ వ్యవసాయం పోర్ట్‌ఫోలియో బాధ్యతలు స్వీకరించారు, తన పరిపాలనా నైపుణ్యంతో ఆహార రేషన్ సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొన్నారు. భారతదేశాన్ని బ్రిటన్ భానిసత్వం నుంచి విముక్తి చేయడానికి మరియు దేశాన్ని బలోపేతం చేయడానికి కిద్వాయ్ ఎంతో అంకితభావంతో అతని రాజకీయ జీవితంలో కృషి చేశారు. 1956లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ రఫీ అహ్మద్ కిద్వాయ్ అవార్డును సృష్టించడంతో అతని రచనలు గుర్తించబడ్డాయి. కమ్యూనికేషన్ మంత్రిగా కిద్వాయ్ పదవీకాలం అతనికి ఆవిష్కరణ మరియు ప్రభావానికి ఖ్యాతిని సంపాదించిపెట్టింది. అయితే ఆహార మంత్రిత్వ శాఖలో ప్రతికూల పరిస్థితులలో అతని నాయకత్వం విజయవంతంగా ముందుకుసాగిందని ప్రశంసించబడింది. అతని పటిమ రఫీకి పరిపాలన మాంత్రికుడిగా మరియు అద్భుత వ్యక్తిగా పేరు తెచ్చింది. రఫీ అహ్మద్ కిద్వాయ్ భారత స్వాతంత్ర్య సాధనలో మరియు ఆ తరువాత పరిపాలనలోని వివిధ పాత్రలలో చర్య మరియు అంకితభావాన్ని కలిగి ఉన్నాడు. సంక్షోభాలను త్వరితగతిన పరిష్కరించడంలో మరియు వినూత్న పరిష్కారాలను అమలు చేయడంలో అతని సామర్థ్యం అతని అద్భుతమైన నాయకత్వ లక్షణాలను వెలుగులోకి తెచ్చింది. కమ్యూనికేషన్స్ నుండి వ్యవసాయం వరకు వివిధ రంగాలకు ఆయన చేసిన కృషి దేశాభివృద్ధిపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. నిబద్ధత కలిగిన స్వాతంత్ర్య సమరయోధుడిగా మరియు నైపుణ్యం కలిగిన నిర్వాహకుడిగా అతని వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది.

శ్రీలేఖ సాహితి, వరంగల్

ఆహ్వానము

చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక విశిష్టాద్వైత జాతీయ సాహిత్య పురస్కారం

12-05-2024 సాయంత్రం 5.00 గంటలకు

గౌ॥ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారి గృహములో

జూబ్లీ హిల్స్, హైదరాబాద్

ముఖ్య అతిథి

"పద్మవిభూషణ్" గౌ॥ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు

మాజీ ఉపరాష్ట్రపతి, భారత ప్రభుత్వం

సభాధ్యక్షులు

డా॥ రేవూరి అనంత పద్మనాభరావు

సత్కారములు

శ్రీమతి శ్రీదేవి మురళీధర్

హైదరాబాద్

డా॥ వైష్ణవ వేంకటరమణమూర్తి

నంద్యాల

శ్రీ గార రంగనాథం

రాజాం, విజయనగరం జిల్లా

పుస్తకావిష్కరణలు

శుభాష్యము – కరదీపిక

వేదాంత దేశికులు – హంస సందేశము

రూ.2.5 కోట్లు ఇస్తే ఈవీఎంను మార్చేస్తా!.. నిందితుడు అరెస్ట్

పుణె మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రూ.2.5 కోట్లు ఇస్తే ఈవీఎంను మార్చేస్తానని మోసగించేందుకు ప్రయత్నించిన ఓ జవానును రాజకీయ నేత ఒకరు చాకచక్యంగా వ్యవహరించి పోలీస్‌లకు పట్టించాడు. మహారాష్ట్ర లోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. సైన్యంలో పనిచేస్తున్నమారుతి ధక్నే అనే వ్యక్తి ఇటీవల పుణెలో మహారాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నేత శివసేన (యూబీటీ) నాయకుడు అంబాదాస్ దన్వేను కలిశాడు. నిర్దిష్ట అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చేలా చిప్‌ను ఉపయోగించి ఈవీఎంను మారుస్తానని, అందుకు తనకు రూ.2.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో దన్వే పోలీస్‌లకు సమాచారం ఇచ్చాడు.నిందితుని ఆధారాలతో పట్టించేందుకు పక్కా వ్యూహం అమలు చేశారు. మంగళవారం సాయంత్రం దన్వే సోదరుడు రాజేంద్ర , నిందితుడిని ఓ హోటల్‌కు పిలిపించాడు. అక్కడ రూ.1.5 కోట్లకు డీల్ వూర్తి చేసుకున్నట్టు అతడిని నమ్మించి టోకెన్ కింద రూ. లక్ష ఇచ్చాడు. అప్పటికే అక్కడకు చేరుకున్న పోలీస్‌లు నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. " నిందితుడికి భారీ మొత్తంలో అప్పులు ఉన్నాయి.

వాటిని తీర్చేందుకు ఇలా అడ్డదారిలో మోసాలకు ప్రయత్నించాడు. అతడిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నాం" అని పోలీస్‌లు వెల్లడించారు. అహ్మద్ నగర్ జిల్లాకు చెందిన మారుతి ధక్నే , జమ్ముకశ్మీర్ లోని ఉదంపూర్ ప్రాంతంలోఆర్మీ బేస్‌లో విధులు నిర్వర్తిస్తున్నట్టు పోలీస్‌లు తెలిపారు

కడియం శ్రీహరి నకిలీ దళితుడు

–మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నిప్పులు

హనుమకొండ, మే 09 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. బుధవారం హనుమకొండలో తాడికొండ రాజయ్య మాట్లాడుతూ.. కడియం శ్రీహరి నకిలీ దళితుడని ఆరోపించారు.అలాగే ఆయన కుమార్తె కడియం కావ్య నకిలీ మతస్థురాలన్నారు. శ్రీహరిపై కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యేలంతా ఆగ్రహంతో ఉన్నారన్నారు. శ్రీహరిని ఓన్ చేసుకునేందుకు ఆ పార్టీలో ఎవరు ముందుకు రావడం లేదని చెప్పారు. అలాగే కడియం శ్రీహరిపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహంతో రగిలిపోతున్నారని చెప్పారు. ఈ నాలుగు నెలల్లో నాలుగు లక్షల మందికి కల్యాణ లక్ష్మీ పథకం వర్తింప చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు.ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనాపూర్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి గెలుపొందారు. అనంతరం ఆయనతోపాటు ఆయన కుమార్తె కడియం కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసింది.అయితే తాను ఎన్నికల బరిలో దిగనంటూ.. కారు పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాసింది. ఆ క్రమంలో తాను ఎందుకు ఎన్నికల బరిలో నిలవడం లేదో కారణాలు సైతం ఆ లేఖలో పొందు పరిచింది. అనంతరం కడియం శ్రీహరి, కడియం కావ్య ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో వరంగల్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరు ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఇటువంటి పరిస్థితుల్లో కడియం శ్రీహరిపై బీఆంఎస్ పార్టీ నేతలు మండిపడుతున్నారు.

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నయా నాటకాలకు తెర లేపుతున్నారు

–రఘు నందన్ రావు దుబ్బాకలో ఓడిపోతే కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోలేదా

–పోలీసులతో డబ్బులు పంచి గెలిచినందుకు కేసీఆర్‌కు సిగ్గు ఉండాలి

–కేసీఆర్‌ను శ్రీకృష్ణ జన్మస్థలానికి పంపడం ఖాయం: రఘునందన్ రావు

సిద్దిపేట, మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నయా నాటకాలకు తెర లేపుతున్నారని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... రఘు నందన్ రావు దుబ్బాకలో ఓడిపోతే కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోలేదా అని అన్నారు. పోలీసులతో డబ్బులు పంచి గెలిచినందుకు కేసీఆర్‌కు సిగ్గు ఉండాలంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకట్ రాంరెడ్డి ఎన్ని కట్టలు కట్టించినందుకు మెదక్ సీటు ఇచ్చావ్ కేసీఆర్ అని నిలదీశారు. కేసీఆర్ డబ్బులు ఇచ్చి గెలిచారని రాధ కిషన్ రావు చెప్పలేదా అని ప్రశ్నించారు. "దుబ్బాక బై ఎన్నికల్లో నిన్ను, నీ అల్లున్ని కొట్టలేదా కేసీఆర్" అంటూ నిలదీశారు. సిద్దిపేట జిల్లాలలో వంద మంది తనలాంటి జీవితాలను కేసీఆర్ ఆగం చేశారని మండిపడ్డారు. మెదక్‌తో కేసీఆర్‌కు పేగు బంధం ఉన్నదని సెంటిమెంట్ పండిస్తున్నారన్నారు.కేసీఆర్‌కు తెలంగాణ పౌరుషం ఉంటే డబ్బులు పంచలేదని వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్‌లో పనిచేసిన నాయకులకు కేసీఆర్ ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కేసీఆర్ కామారెడ్డి లో, కూతురు నిజామాబాద్‌లో చెల్లలేదని.. కొడుకు ఎంపీగా పోటీకి ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్ రావుఃకు వెంకట్ రాంరెడ్డి బినామీ కాదని చెప్పాలని డిమాండ్ చేవఆరు. కేసీఆర్‌కు వెంకట్ రాంరెడ్డి ముద్దు అయితే శ్రీకాంత్ చారి తల్లికి ఎందుకు సీటు ఇవ్వలేదన్నారు. "రఘునందన్ రావు మెదక్ ఎంపీగా గెలవడం ఖాయం... మిమ్మల్ని శ్రీ కృష్ణ జన్మస్థలంకు పంపడం ఖాయం" అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

పర్యావరణ భావజాల పార్టీలను ఎన్నుకోవాలి - పర్యావరణ ప్రేమికులు

ప్రజలకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి

హైదరాబాద్ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); పర్యావరణం పట్ల బాధ్యతగా వ్యవహరించే పార్టీలకు మాత్రమే రానున్న ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య బుధవారం బాగ్ లింగం పల్లిలో విలేకరులతో మాట్లాడారు. దశబ్దాలుగా రాజకీయపార్టీలు పర్యావరణ పరిరక్షణ ఊసు చేయలేదని, దీంతో ప్రకృతి విపత్తులు సమాజాన్ని ఇబ్బందులకు గురించేస్తున్నాయని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే ఐక్యరాజ్య సమితి పర్యావరణ పరిరక్షణ గురించి హెచ్చరించినా పాలుకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆరోపించారు. ప్రకృతి పై ఉదాసీనత ప్రమాదం అని తెలిసినా పట్టించుకోని రాజకీయ పార్టీలను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గతంలో ఎన్నడూ లేనంత ఎండలు భయపెడుతున్న వేళ గౌరవ ప్రదమైన గెలుపుకోసం రాజకీయ పార్టీలు తక్షణమే ప్రత్యేకంగా పర్యావరణ పాలసీ ప్రకటించి ఓట్లు అడగాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక ప్రగతికి పర్యావరణ పరిరక్షణే కీలకమని ఆయన రాజకీయపార్టీలకు గుర్తు చేశారు.

నౌకా నిర్మాణంలో దేశవాళీ భాగాల ఉపయోగాన్ని పెంచడంకోసం మరిన్ గ్రేడ్ ఉక్కు

కొనుగోలుకై ప్రైవేటు రంగం తో ఎమ్ఒయు ను కుదుర్చుకున్నభారతీయ కోస్తాతీర రక్షకదళం

న్యూఢిల్లీ, మే 9:నౌకా నిర్మాణం లో దేశవాళీ సామగ్రి ని ఉపయోగించడానికి ప్రోత్సాహాన్ని ఇవ్వడం లో భాగం గా స్వదేశీ మరిన్ గ్రేడ్ ఉక్కు కొనుగోలు కోసం ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసిజి) మరియు జిందల్ స్టీల్ ఉ పావర్ (జెఎస్‌పి) లు 2024 మే నెల 7 వ తేదీ నాడు ఒక అవగాహన పూర్వక ఒప్పంద పత్రం (ఎమ్ఒయు) పైన న్యూ ఢిల్లీ లో సంతకాలు చేశాయి. ఒప్పందం లో భాగస్వామ్యం పంచుకొన్న రెండు సంస్థలు దేశ హితం కోసం స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం కోసం అవసరమైన సామర్థ్య నిర్మాణానికి వాటి నిబద్ధత ను చాటిచెప్పాయి.

ఈ ఎమ్ఒయు రక్షణ సంబంధి జటిల సవాళ్ళ ను ఎదుర్కోవడం లో పబ్లిక్ – ప్రైవేటు భాగస్వామ్యానికి ఉన్న ప్రాముఖ్యాన్ని నొక్కి చెప్తుంది. ఈ ఎమ్ఒయు కుదిరిన సందర్భం లో ప్రభుత్వ సంస్థల కు మరియు ప్రైవేటు రంగాని కి మధ్య సహకారం ఏర్పడవలసిన అవసరాన్ని కూడ స్పష్టం చేస్తున్నది. నాణ్యత, గ్రేడు లు, డైమన్షన్ లతో పాటు ఎమ్ఒయు లో నిర్దేశించిన ఉక్కు ప్లాంటు లు ఎప్పటికప్పుడు నౌకానిర్మాణం కోసం అవసరమైన కొన్ని రకాల ఉక్కు ను అవి తయారు చేయవలసిన ఉత్పత్తి, ఐసిజి కి సరఫరా చేయడం కోసం నిర్దిష్ట శిప్ బిల్డింగ్ యార్డుల కు ఇవ్వవలసిన హామీ ల వంటివి ఎమ్ఒయు లో ఇమిడి ఉన్న కీలకమైన ప్రయోజనాల లో ఉన్నాయి.

ఎమ్ఒయు పై ఐసిజి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (మెటీరియల్ ఉ మెయిన్‌టెనెన్స్) ఐజి శ్రీ హెచ్.కె. శర్మ మరియు జెఎన్‌పి యొక్క చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ ఎస్.కె. ప్రధాన్ లు ఐసిజి కి చెందిన సీనియర్ అధికారుల సమక్షం లో సంతకాలు చేశారు.

కేరళలో సముద్రం లో తీవ్ర అస్వస్థత బారిన పడ్డమత్స్యకారుడిని కాపాడిన ఐసిజి

న్యూఢిల్లీ, మే 9:కేరళ లోని బేపోర్ నుండి దాదాపు గా 40 నాటికల్ మైళ్ళ ఆవల చేపలు పట్టే భారతీయ పడవ (ఐఎఫ్‌బి) జజీరా నుండి సముద్రం లో తీవ్ర అస్వస్థత కు లోనైన మత్స్యకారుడి ని భారతదేశ కోస్తా తీర రక్షక దళం (ఐసిజి) 2024 మే నెల 7 వ తేదీ నాడు రక్షించింది. సముద్రం లోకి పడిపోవడం తో జారలి కి తాను సముద్ర జలాల్లో మునిగిపోతున్నట్టు అనిపించింది. ఆయన ను ఐఎఫ్‌బి కాపాడింది; అయితే, మత్స్యకారుని ఊపిరితిత్తుల లో అదనపు నీరు నిండిపోయిన కారణం గా ఆయన స్థితి క్షీణించింది.పడవ లోని ఇతర నావికులు వైద్య చికిత్స అవసరమంటూ ఒక సందేశాన్ని పంపించగా ఐసిజి ప్రతిస్పందించింది. కోచి కి చెందిన వైద్య చికిత్స బృందం తో పాటు గా ఆర్యమాన్ మరియు సి-404 నౌకలతో కలసి తన అడ్వాన్స్డ్ లైట్ హెలికాప్టర్ ను రంగం లోకి దింపింది. ఐసిజి తన ఉన్నత ఉపకరణాల మాధ్యం ద్వారా ఐఎఫ్‌బి జాడ ను గుర్తించి, రోగి ని విమానం లొ కోచి కి తీసుకు పోయింది. తరువాత అతడి ని దగ్గర లోని ఒక ఆసుపత్రి లో చేర్పించడమైంది.

పని తీరు యొక్క సూచికలను గురించి చర్చించడంతో పాటుగా

ఖరారు చేయడం కోసం గనుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 9:గనుల మంత్రిత్వ శాఖ 'స్టేట్ మైనింగ్ ఇండెక్స్' అంశం పై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ – ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ (ఐఐటి–ఐఎస్ఎమ్), ధన్‌బాద్ సహకారం తో ఈ రోజు న దిల్లీ లో ఒక రోజు పాటు కార్యశాల ను విజయవంతం గా నిర్వహించింది. ఈ ఇండెక్స్ ఏదైనా ఒక రాష్ట్రం లో గనుల సంబంధి వ్యాపారాన్ని నిర్వహించడం లో సౌలభ్యానికి దోహదం చేసేటటువంటి వేరు వేరు అంశాల ను గురించిన అవగాహన ఏర్పడడాని కి గనుల రంగం లోని స్టేక్ హోల్డర్స్ కు ఒక సాధనం గా ఉపయోగ పడనుంది.

ఈ వర్క్ శాపునకు గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వి.ఎల్. కాంతా రావు అధ్యక్షత వహించారు. ఆయన తన కీలకోపన్యాసం లో, గనుల రంగం యొక్క అభివృద్ధి ప్రక్రియ లో రాష్ట్రాలు పూనుకొని చేసే ప్రయాసలు సంబంధి విధానాల రూపకల్పన లో సముచితమైన స్థానాన్ని పొందుతాయి అంటూ ఆ ప్రయాసల కు గల ప్రాముఖ్యాన్ని వివరించారు. 'స్టేట్ మైనింగ్ ఇండెక్సు' ను సిద్ధం చేసుకోవడం సహకార పూర్వక సమాఖ్య వాదాన్ని ప్రోత్సహించడం తో పాటు గా రాష్ట్రాల మధ్య పోటీ ని కూడా ప్రోత్సహించ గలుగుతుంది అంటూ ఆయన నొక్కి చెప్పారు. ఈ అభ్యాసం సఫలం కావడం లో రాష్ట్రాల యొక్క క్రియాశీల ప్రాతినిధ్యం ఎంతయినా ముఖ్యం అని ఆయన అన్నారు. గణాంక సమాచారాన్ని సకాలం లో దాఖలు చేయడం ద్వారా డేటా కలెక్కన్ యత్నాల లో రాష్ట్రాలు సాయ పడాలి అంటూ ఆయన అభ్యర్థించారు.

ఈ వర్క్ శాప్ విధాన రూపకర్తలను, అడ్ మినిస్ట్రేటర్ లను, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల ను ఒక చోటు కు తెచ్చింది. ఇండెక్స్ రూపురేఖలు మరియు విధానం లో భాగం కాబోయే సూచికలను మరియు ఉప సూచికల ను గురించి చర్చించి మరి వాటిని ఖరారు చేయడం కోసం ఉద్దేశించిన వర్క్ శాపు లో 26 రాష్ట్రాల ప్రిన్సిపల్ సెక్రట్రీ లు, డైరెక్టర్ లు మరియు ఇతర అధి కారులు కూడా పాలుపంచుకొన్నారు. రాష్ట్రాల నుండి అందిన సూచనల ను, సలహాల ను లెక్క లోకి తీసుకొని, స్టేట్ మైనింగ్ ఇండెక్స్ రూపు రేఖల ను ఖాయపరచడం జరుగుతుంది; ఇండెక్స్ ను 2024 జులై లో విడుదల చేయడం జరుగుతుంది. ఈ సూచిక లో వాస్తవ స్థానాల ను ఖాయపరచడం 2025 ఏప్రిల్ లో కొలిక్కి వస్తుంది.

సౌథ్ చైనా సీ కు ఈస్టర్న్ ఫ్లీట్ ను పంపించడంలో భాగంగా

సింగపూర్ కు చేరుకొన్న భారతదేశ నౌకాదళం

న్యూఢిల్లీ, మే 9:భారతీయ నౌకాదళాని కి చెందిన నౌక లు దిల్లీ, శక్తి మరియు కిల్ టన్ లు ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఆర్ ఎడిఎమ్ శ్రీ రాజేశ్ ధన్‌ఖడ్ నేతృత్వం లో 2024 మే నెల 6 వ తేదీ నాడు సింగపూర్ కు చేరుకొన్నప్పుడు ఆ నౌకల కు సింగపూర్ గణతంత్ర నౌకాదళ సిబ్బంది తో పాటు గా సింగపూర్ లో భారతదేశం యొక్క హై కమిశనర్ ల ద్వారా స్నేహపూర్ణ స్వాగతం పలకడమైంది. ఈ సందర్శన సౌథ్ చైనా సీ లో భారతదేశ నౌకాదళం యొక్క ఈస్టర్న్ ఫ్లీట్ యొక్క నిర్వహణ పరమైన నియుక్తి లో ఒక భాగం గా ఉంది. ఈ యాత్ర అనేక కార్యక్రమాలు మరియు కార్యకలాపాల మాధ్యం ద్వారా రెండు సముద్ర దేశాల కు మధ్య దీర్ఘకాలిక మైత్రి ని మరియు సహకారాన్ని మరింత గా బలపరచడం కోసం ఉద్దేశించినటువంటిది.

ఈ నౌకలు నౌకాశ్రయం లో నౌకలు విడిది చేసే కాలం లో, భారతదేశం లో హై కమిషన్ తో సమావేశాలు, సింగపూర్ గణతంత్రం యొక్క నౌకాదళం తో వృత్తి కౌశలం సంబంధి సమావేశాలు, విద్య రంగ ప్రముఖుల తో మరియు కమ్యూనిటీ అవుట్ రీచ్ సహా విభిన్నమైన కార్యకలాపాల ను చేపట్టడం కోసం పథకాలను రూపొందించడమైంది. ఇది రెండు నౌకాదళాల యొక్క ఉమ్మడి విలువల ను చాటిచెబుతుంది.భారతీయ నౌకాదళం మరియు సింగపూర్ గణతంత్రం యొక్క నౌకాదళం ల మధ్య గడచిన మూడు దశాబ్దాల లో బలమైనటువంటి సంబంధాలు ఉన్నాయి వరుస యాత్రలు, సర్వోత్తమ అభ్యాసాల ఆదాన, ప్రదానం మరియు పరస్పర శిక్షణ వ్యవస్థల మాధ్యం ద్వారా సహకారం, సమన్వయం దృఢతరమైంది. ప్రస్తుతం నౌకల ను పంపడం అనే పరిణామం రెండు నౌకాదళాల కు మధ్య నెలకొన్న బలమైన సంబంధాల కు ఒక ప్రమాణం గా ఉంది.

ఆ 48 గంటలు అత్యంత కీలకం: సీఈసీ రాజీవ్ కుమార్

హైదరాబాద్, మే 9 :ఈ నెల 13న జరగనున్న నాలుగో దశ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. పోలింగ్‌కు ముందు 48 గంటలు కీలకమని.. అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఏపీ, తెలంగాణని సునిశితమైన రాష్ట్రాలుగా గుర్తించాం. నగదు ప్రవాహాన్ని అడ్డుకోవాలి. హింసకు తావులేకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలి. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలని రాజీవ్‌కుమార్ సూచించారు. ప్రత్యేకించి సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చూడాలని సూచించారు. ప్రత్యేకించి ఏపీలో కొన్ని జిల్లాలు ఎంతో సునిశితమైనవిగా గుర్తించామని, ప్రత్యేక పరిశీలకులు ఆయా జిల్లాల్లో తరచుగా పర్యటించాలని ఆదేశించారు.



అభ్యుదయ, ప్రజాస్వామిక, వివిధ ఎం.ఎల్ గ్రూపుల అభ్యర్థులను బలపర్చండి

–కరపత్రాల ఆవిష్కరణ సభలో సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ పిలుపు

హైదరాబాద్ మే 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మే-13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అభ్యుదయ, ప్రజాస్వామ్య, లౌకిక స్వతంత్ర అభ్యర్థులను మరియు వివిధ మార్క్సిస్టు–లెనినిస్టు పార్టీల విప్లవ సంస్థలకు చెందిన అభ్యర్థులను బలపర్చి, అభివృద్ధి నిరోధక, అవకాశవాద దళారి దోపిడీ పాలకవర్గ పార్టీలకు చెందిన అభ్యర్థులను బలంగా తిరస్కరించాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ విప్లవ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. బాగ్ లింగంపల్లిలో జరిగే పార్లమెంట్ ఎన్నికల భూటకత్వాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టండి!కార్పొరేట్ మనువాద దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా జరిగే వర్గపోరాటాలలో భాగస్వాములు కండి!! అనే కరపత్ర ఆవిష్కరణ సభ భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మల్లెపల్లి ప్రభాకర్ ప్రసంగిస్తూ భదాభూర్జువా, భూస్వామ్య, సామ్రాజ్య వాద ప్రయోజనాలను పరిరక్షించే పార్టీల పట్ల ప్రజలకు ఎలాంటి భ్రమలు ఉండనవసరం లేదని అన్నారు. వర్గ పోరాటాలు, ప్రజాఉద్యమాలలో భాగస్వాములై వ్యవసాయిక విప్లవం, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారానే ప్రజల మౌళి సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందని స్పష్టం చేశారు. కుల, మత, ప్రాంతీయ రాజకీయాలతో ప్రజల మధ్య విద్వేషాలు పెంచే కుల, మత, ప్రాంతీయ వాదులకు చెందిన అభ్యర్థులను బలంగా నిలదీయాలని కోరారు. ఇలాంటి వారివల్ల ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం, ఆత్మహత్యలు లాంటి రుగ్మతలతో దేశ ప్రజలు అల్లాడి పోతున్నారని గుర్తుచేశారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అవిబడాబాబుల కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకు పాటుపడేవే తప్ప, ప్రజల ప్రయోజనాలను నెరవేర్చే పార్టీలు కావని ఎత్తిచూపారు. అప్పులతో దేశాన్ని తాకట్టుపెట్టి, అన్ని రంగాలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారని అన్నారు. ఇలాంటి క్రమంలో ఆదివాసులు, దళితులు, మేదావులు, మైనార్టీ ప్రజలు తమపై జరుగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడన, అణిచివేత, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా వివిధ సెక్షన్ల ప్రజానీకం తమ మనుగడ కొరకు జరుగుతున్న పోరాటాలకు మద్దతుగా నిలబడి, ముందుండి ఉద్యమించాలని కోరారు. ఈపై కార్యక్రమంలో ఐపిఓడభ్యూ సంపంగి పద్మ, పెర్క సునీత, బొనుగుల లలిత, అరుణ, బానుబేగం, ఐపివైఎల్ బానోత్ సంతోష్ నాయక్, ఇఫ్టూ(శ్రామిక స్పందన) షేక్ షావలి, ఎస్.సుదాకర్, కె.నర్సన్న, అనీఫ్, ఏపిఎంఎస్ మంతూరి అంజినేయులు, లావణ్య, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావిడ, సైయద్ మైమూద తదితరులు పాల్గన్నవారిలో ఉన్నారు.

చంద్రబాబు ఊసరవెల్లి.. మైనార్టీలపై దొంగ ప్రేమ..జగన్

–రిజర్వేషన్ తప్పకుండా ఉండాల్సిందే
–ఉర్దూ భాషకు మేమే గుర్తింపు ఇచ్చాం
–ఆరు నూరైనా నాలుగు శాతం రిజర్వేషన్ ఇవ్వాలి
–రిజర్వేషన్ రద్దు చేసే పార్టీతో బాబు దోస్తీ
–చంద్రబాబు ఊసరవెల్లిలాంటోడు
–మైనార్టీలపై దొంగ ప్రేమగా నటిస్తున్నాడు
–వైసీపీలో ముస్లింలకు సముచిత స్థానం
–డిప్యూటీ సీఎం పదవి కూడా ఇచ్చాం
–కర్నూలు ప్రచార భేరీలో సీఎం జగన్

అమరావతి, మే 9 :చంద్రబాబు రాజకీయం ఊసరవెల్లిలాంటిదని, అది బాగా ముదిరిపోయిన తొండగా మారిందని ఏపీ సీఎం జగన్ ఎద్దేవా చేశారు. కర్నూలులో గురువారం జరిగిన ప్రచార భేరీలో మైనారిటీల రిజర్వేషన్ల అంశంపై స్పందించారు. ''చంద్రబాబు ఒకవక్క ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీతో జత కడతారు. మరోవైపు మైనారిటీలను మోసం చేసేందుకు దొంగ ప్రేమ నటిస్తారు.. ఇంతకన్నా ఊసరవెల్లి రాజకీయాలు ఉంటాయా .. ఆరు నూరైనా.. నూరు ఆరైనా నాలుగు శాతం రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందే. ఇది మీ జగన్ మాట. ఇది వైఎస్సార్ బిడ్డ మాట" అని ఉద్ఘాటించారు. మైనారిటీలకు రిజర్వేషన్లపై మోదీ సమక్షంలో చంద్రబాబు ఇలా మాట్లాడగలగా . అసలు మైనారిటీ రిజర్వేషన్లు రద్దు చేస్తామన్నా కూడా ఎందుకు బీజేపీతో కొనసాగుతున్నారు" అని సీఎం నిలదీశారు.

మీ బిడ్డకు కులం, మతం, వర్గం తేలీదు..

మీ బిడ్డది మనసున్న ప్రభుత్వం. కులం, మతం, వర్గం చూడకుండా ఏ పార్టీకి ఓటేశారన్నది కూడా చూడకుండా.. కేవలం పేదరికం మాత్రమే చూశాడు. వాళ్ల బతుకుల్ని మార్చడం కోసమే అడుగులు వేశాడు. కానీ, చంద్రబాబు అలా కాదు.. చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయం. ఇక్కడున్న వేల జనాలకే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నప్రజలకూ చెప్పాలి. నాలుగు శాతం రిజర్వేషన్లు కేవలం మతం ప్రాతిపాదికన ఇచ్చింది కాదు. ముస్లింలలోని పటాన్, సయ్యద్, మొగల్స్ లాంటి వాళ్లకు ఇవ్వడం లేదు.. కేవలం వెనుకబాటుతనం ఆధారంగానే ఈ రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే" అని జగన్ అన్నారు.

నా ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం ముస్లిం..

అన్ని మతాల్లో బీసీలు, ఓసీలు ఉంటారు. మైనారిటీలను వేరుగా చూడడం, వాళ్ల నోటిదాకా వెళ్తున్న కూడును లాగేయడం ఎంత వరకు సబబు ? అని జగన్ ప్రశ్నించారు. ఇది కేవలం రాజకీయ స్వార్థం కోసంవాళ్ల జీవితాలతో ఆడుకోవడం దుర్మార్గం కాదా?.. అందుకే ఎన్నార్సీ . సీఏఏ విషయంలో? ఏ అంశంలో అయినా మైనారిటీల మనోభావాలకు, ఇజ్జత్ ఇమాందార్ కు మద్దతుగా నిలబడతాం. ఆరు నూరైనా ముస్లిం రిజర్వేషన్లు ఉండాల్సిందే అని జగన్ అన్నారు. ఈ ప్రభుత్వంలో మైనారిటీల కోసం షాదీ తోఫా లాంటి పథకాలు మాత్రమే ఇచ్చి ఆగిపోలేదు. ఉర్దూ భాషకు ప్రత్యేక గుర్తింపు, ఐదేళ్లు నా పక్కనే ఒక మైనారిటీ సోదరుడికి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం, ఏకంగా ఏడుగురికి ఎమ్మెల్యేలుగా అవకాశమిచ్చాం.. ఇలా మైనారిటీలకు సముచిత స్థానం ఇచ్చింది కేవలం ఈ 59 నెలల కాలంలోనే అని చెప్పడానికి గర్వపడుతున్నా. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అని ప్రతీసారి నేను ఎందుకు అంటానంటే.. ఎంతగా వారి మీద ప్రేమ చూపిస్తే వెనకబడిన ఆ వర్గాలకు రాష్ట్రంలో వారికిచ్చే గౌరవం పెరుగుతుంది. వాళ్లలో ఆత్మ స్థైర్యం, ఆత్మ గౌరవం పెరుగుతుంది. అందుకే ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి నేను నా.. నా.. అని చెప్తాను" అని జగన్ స్పష్టం చేశారు.

ప్రజలలో తలసేమియా గురించి విస్తృత అవగాహన కి ప్రాధాన్యత

న్యూఢిల్లీ, మే 9:శ్రీ అపూర్వ చంద్ర, కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ

కురుమ,యాదవుల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం యాదవ్



ఖమ్మం, మే 9 :(నేటినిజం ప్రతినిధి): కురుమ,యాదవులను గొర్రెల సంఘాలుగా గుర్తించి, ఫెడరేషన్ ఏర్పాటు చేసి, ఎన్సిడిసి స్కీం ద్వారా రుణాలు మంజూరు చేసింది, ప్రతి గొర్రెకు బీమా సౌకర్యం కల్పించింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ కురుమ, యాదవులను నమ్మించి మోసం చేయడం జరిగిందని, కురుమ, యాదవులు చెందాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి, ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సిపిఎం ముదిగొండ మండల పార్టీ కార్యదర్శి బట్టు పురుషోత్తం పిలుపునిచ్చారు. గురువారం ముదిగొండ మండలం కురుమ,యాదవ సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి ప్రమాదకరంగా మారిన మతోన్మాద బిజెపి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అరాచకంను ఎండగట్టాలంటే, ఇండియా కూటమిలోని కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని, అభిప్రాయం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బీ టీమ్ గా వ్యవహరిస్తుంద ని, ఇప్పుడిప్పుడే ఒక తాటిపైకి వస్తున్న బీసీ కులాలను విభజించు పాలించు విధానంతో కెసిఆర్ కులాల మధ్య చిచ్చు పెట్టాడని, ముఖ్యంగా ఎంతో చైతన్యవంతమైన మన ఖమ్మం జిల్లాలో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు పురుషోత్తం, వాకదాని కన్నయ్య, కొట్టే శ్రీనివాసరావు, మీగడ శ్రీనివాసరావు, కంచగట్టు రవి, కాంసాని రవి, కాంసాని అచ్చయ్య, బట్టు రాజు, అమరబోయిన నరేష్, అమరబోయిన చంద్రయ్య, చెన్ను అంజయ్య, చిలకల రామకృష్ణ, చిర్రా లింగయ్య, చిలకల కొండయ్య, మెట్టల గురవయ్య, మాదాల శ్రీను, సిపిఎం సానుభూతిపరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఓ తన 65వ స్థాపన దినాన్ని జరుపుకొంది

న్యూఢిల్లీ, మే 9:బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఒ) 2024 మే నెల 7 వ తేదీ న తన 65 వ స్థాపక దినాన్ని జరుపుకొంటున్నది. ఈ దినాని కి గుర్తు గా న్యూ ఢిల్లీ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమాని కి రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమానె అధ్యక్షత వహించారు. రక్షణ శాఖ కార్యదర్శి తన ప్రసంగం లో బిఆర్ఒ ను ఆ సంస్థ యొక్క బాధ్యతల ను దుర్గమ ప్రాంతాల లో మరియు కఠినమైన శీతోష్ణస్థితి నడుమ విజయవంతం గా నెరవేర్చుతున్నందుకు గాను అభినందించారు. బిఆర్ఒ అత్యంత కీలకమైన సంస్థ, సరిహద్దు ప్రాంతాల లో మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టు ల ద్వారా బిఆర్ఒ దేశ భద్రత తో పాటు గా దీనికి తోడు మారుమూల ప్రాంతాల లో సామాజిక – ఆర్థిక ప్రగతి కి కూడా పూచీ పడడం లో ప్రధానమైన పాత్ర ను పోషిస్తోంది అని ఆయన అన్నారు.

ప్రాజెక్టుల ను కాలబద్ధమైన రీతి న పూర్తి చేస్తున్నందుకు గాను బిఆర్ఒ ను శ్రీ గిరిధర్ అరమానె అభినందించారు. కర్మయోగులు సరిహద్దు ప్రాంతాల లో మౌలిక సదుపాయల అభివృద్ధి ని రికార్డు కాలం లో పూర్తి చేస్తారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు లు శీఘ్రం గా పూర్తి కావడం కోసం బిఆర్ఒ అత్యాధునిక సాంకేతికత ను మరియు వెలకువల ను ఉ పయోగించాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే జరిగిన నాడు మానవ ప్రయాస లు తగ్గుతాయి మరియు మానవ శ్రమ ను మరింత సమర్థమైన విధం గా వినియోగించడం సాధ్యపడుతుంది అని ఆయన అన్నారు. ఆటోమేషన్ మరియు మెకనైజేషన్ లు రాబోయే కాలం లో బిఆర్ఒ కు కీలకం గా మారుతాయి అని ఆయన అన్నారు.

సిల్ క్యారా సొరంగ మార్గం కూలిన సందర్భం లో, సిక్కిమ్ వరదల కాలం లో చేపట్టిన సహాయక మరియు రక్షణ ప్రయాసల లో బిఆర్ఒ సిబ్బంది యొక్క విలువైన తోడ్పాటు ను కూడా రక్షణ శాఖ కార్యదర్శి గుర్తు కు తీసుకు వచ్చారు. ఎంపిక చేసిన సరిహద్దు గ్రామాల సంపూర్ణ అభివృద్ధి లక్ష్యం గా అమలు పరుస్తున్నటువంటి వైబ్రాంట్ విలేజెస్ ప్రోగ్రామ్ లో బిఆర్ఒ ఒక ముఖ్య భూమిక ను పోషించగలదని ఆయన అన్నారు.

ఇదే కార్యక్రమం లో, బార్డర్ రోడ్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ శ్రీ రఘు శ్రీనివాసన్ ప్రసంగిస్తూ, బిఆర్ఒ లో అధికారులు అందరికి శు భాకాంక్షల ను తెలియ జేశారు. దేశం అంతటా ఉనికి ని ఏర్పరచుకొన్నటువంటి బిఆర్ఒ దేశ భద్రత, సంధానం మరియు అభివృద్ధి ల పట్ల తన నిబద్ధత ను ప్రదర్శిస్తోంది అని ఆయన అన్నారు. "మన ఘనమైన పర్వత ప్రాంతాల లోని మౌనం లో– కార్యం మాట్లాడుతుంది" అనేటటువంటి ధ్యేయ వాక్యం ఈ సంస్థ యొక్క సమర్పణ భావాన్ని, దృఢ దీక్ష ను మరియు దేశం లోని సుదూర ప్రాంతాల లో నివసిస్తున్న ప్రజల జీవనాల పైన ప్రసరిస్తున్న ప్రభావాన్ని వేనోళ్ళ వ్యక్తం చేస్తోంది అని ఆయన అన్నారు. 'ప్రదేశాల ను కలపడం ప్రజల ను కలపడం' అనే ప్రతిజ్ఞ ను సంస్థ సిబ్బంది అందరు మరొక్క మారు స్వీకరించాలి; మరి అదే స్ఫూర్తి తో ప్రగతి, సమృద్ధి మరియు ఐకమత్యం ల తాలూకు చిరకాల వారసత్వాన్ని చాటి చెప్పాలి అని ఆయన ఉ ద్ఘాటించారు.

ఈ కార్యక్రమం లో కొన్ని పుస్తకాల ను రక్షణ శాఖ కార్యదర్శి ఆవిష్కరించారు, వాటిలో.. సెలా సొరంగ మార్గాన్ని గురించిన ఒక సంగ్రహం తో పాటు 'ఊంచీ సడ్ కేఁన్', 'పథ్ ప్రదర్శక్' లతో పాటు 'పథ్ వికాస్' అనే గ్రంథాలు ఉన్నాయి. ఆయన 2023–24 సంవత్సరం లో ఉత్కృష్ట ప్రదర్శనకు గాను పురస్కారాల ను బిఆర్ఒ అధికారుల కు ప్రదానం చేశారు. అంతేకాకుండా, సంస్థ లో మహిళా కార్యసాధకుల కు అభినందనల ను తెలియజేశారు. సెలా టనల్ ప్రాజెక్టు లోను, వివిధ ప్రాజెక్టుల లోను మరియు సిక్కిమ్ వరద ల కాలం లోను శ్రమించిన కేజువల్ పెయిడ్ లేబరర్స్ ను కూడా సమ్మానించడమైంది.

కేవలం రెండు ప్రాజెక్టుల తో 1960 వ సంవత్సరం లో బిఆర్ఒ ను స్థాపించడమైంది. ఆ రెండు ప్రాజెక్టులు ఏవేవి అంటే – వాటిలో ప్రాజెక్టు టస్కర్ (ప్రస్తుత 'వర్తక్') మరియు ప్రాజెక్టు బీకన్ లు ఉన్నాయి. బిఆర్ఒ ప్రస్తుతం 11 రాష్ట్రాల లో మరియు మూడు కేంద్ర పాలిత ప్రాంతాల లో 18 ప్రాజెక్టుల ను నిర్వహిస్తూ, ఒక చైతన్యభరితం అయినటువంటి సంస్థ గా రూపుదిద్దుకొన్నది. ఈ సంస్థ ఇక అతి కఠినమైన ఎత్తు ప్రాంతాలలోను మరియు మంచు పరచుకొని ఉ ండేటటువంటి ప్రాంతాల లోను ఒక అగ్రగామి మౌలిక సదుపాయాల నిర్మాణ సంస్థ గా పేరు తెచ్చుకొన్నది.

బిఆర్ఒ ముఖ్యం గా సాయుధ బలగాల యొక్క వ్యూహాత్మక అవసరాల ను తీర్చడం కోసం ఉత్తర సరిహద్దు ప్రాంతం లోను మరియు పశ్చిమ సరిహద్దు ప్రాంతం లోను 9,000 అడుగుల నుండి 19,000 అడుగుల ఎత్తున ఉన్న ప్రాంతాల లో రహదారుల నిర్మాణం మరియు నిర్వహణ కార్యాల ను భుజాన వేసుకొంటున్నది. ఆరు దశాబ్దాల లో, ఈ సంస్థ భారతదేశం లోని సరిహద్దు ప్రాంతాలతో పాటు భూటాన్, మ్యాంమార్, అఫ్ గానిస్తాన్, తాజికిస్తాన్ లు సహా మిత్ర దేశాల లో ప్రతికూల జలవాయు మరియు భౌగోళిక పరిస్థితుల లో 62,214 కిలో మీటర్ లకు పైగా రహదారుల ను, 1,005 వారిధుల ను, ఏడు సొరంగాల ను మరియు 21 వాయు క్షేత్రాల ను నిర్మించిన సంస్థ ఇది. తద్వారా ఈ సంస్థ దేశం యొక్క వ్యూహాత్మక లక్ష్యాల సాధన లో తన వంతు తోడ్పాటు ను అందిస్తున్నది.

బిఆర్ఒ మొత్తం 3,611 కోట్ల రూపాయల విలువ కలిగిన 125 మౌలిక సదుపాయాల సంబంధి ప్రాజెక్టుల ను 2023–24 లో పూర్తి చేసింది. వీటిలో అరుణాచల్ ప్రదేశ్ లో బాలిపాడా–చార్ ద్వార్–తవాంగ్ రోడ్డు లో భాగం గా సెలా సొరంగ మార్గం నిర్మాణం కూడా ఉంది.

ఈ సొరంగ మార్గాన్ని ఇటీవలే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈటానగర్ లో వర్చువల్ మాధ్యం ద్వారా దేశ ప్రజల కు అంకితం చేశారు. బిఆర్ఒ 4.10 కిలో మీటర్ ల పొడవైన శింకున్ లా సొరంగాన్ని నిర్మించే వని ని త్వరలోనే ప్రారంభించనుంది. ఈ సొరంగ మార్గం ఒకసారి నిర్మాణం పూర్తి అయింది అంటే గనక, 15,800 అడుగుల ఎత్తున ప్రపంచం లో అతి ఎత్తయినటువంటి సొరంగ మార్గం గా పేరు తెచ్చుకోనుంది. ఇది ప్రస్తుతం చైనా లో 15,590 అడుగుల పొడవైన మిలా సొరంగ మార్గాన్ని అతిగమించనుంది.

బిఆర్ఒ బాగ్ డోగ్ రా మరియు బరాక్ పుర్ అనే పేరులు ఉన్న రెండు ప్రముఖ ఎయర్ ఫీల్డ్ ప్రాజెక్టుల ను పూర్తి చేసిన ఘనత ను దక్కించుకుంది. ఈ ప్రాజెక్టు లు బిఆర్ఒ ఉత్కృష్ట యాత్ర లో మరొక మైలురాయి అని చెప్పాలి. రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింహ్ మథ్ ఎయర్ ఫీల్డ్ ప్రాజెక్టు కు ఇటీవలే శంకుస్థాపన జరిపారు. ఈ ప్రాజెక్టు ను రెండే వర్కింగ్ సీజన్ లలో సాకారం చేయాలి అని బిఆర్ఒ లక్ష్యం గా పెట్టుకొంది.

గడచిన కొన్ని సంవత్సరాల లో, బిఆర్ఒ యొక్క బడ్జెటు వ్యయం గణనీయం గా పెరిగింది. ఈ పరిణామం సంస్థ యొక్క సామర్థ్యం మరియు ప్రభావం లలో పెద్ద పురోగతి కి సూచిక గా ఉంది. బడ్జెటు పరం గా సమర్థన అధికం కావడం తో కీలకమైన ప్రాజెక్టుల ను ప్రారంభించే, మౌలిక సదుపాయాల ను అభివృద్ధి పరచడం లో జోరు ను జతపరచే మరియు ఆ యా ప్రాజెక్టుల నిర్వహణ పరంగా తత్పరత ను వృద్ధి చెందింప చేసుకొనేందుకు సంస్థ కు తగిన అండదండలు లభించినట్లయింది.

బిఆర్ఒ పురుషుల తో పాటు మహిళల కు సమాన అవకాశాల ను కల్పించడం, మహిళల కు ముఖ్యమైన పదవుల ను మరియు అవకాశాల ను ఇవ్వడం లో అగ్రగామి గా ఉంది. కర్నల్ పూనింగ్ డోమింగ్ వంటి అధికారులు లద్దాఖ్ తూర్పు ప్రాంతం లో కీలకమైన ప్రాజెక్టుల కు నేతృత్వం వహిస్తున్నారు. సెలా టనల్ ప్రాజెక్టు ను ఫలప్రదం గా పూర్తి చేయడం లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజీనియర్ (సివిల్) శ్రీమతి నికిత చౌధరి ఒక ముఖ్య పాత్ర ను పోషించారు.

కమాండెంట్స్ కాన్క్లేవ్ యొక్క ఆరో సంచికను పుణెలో నిర్వహించడమైంది

న్యూఢిల్లీ, మే 9:కమాండెంట్స్ కాన్క్లేవ్ యొక్క ఆరో సంచిక ను ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ప్రధాన కేంద్రం ఆధ్వర్యం లో 2024 మే నెల 7 వ తేదీ నాడు పుణె లోని మిలిటరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో నిర్వహించడమైంది. సాయుధ దళాల శిక్షణ సంస్థ ల (ఎఎఫ్టిఐస్) మరియు యుద్ధ తంత్ర కళాశాల లకు చెందిన కమాండెంట్ లతో పాటు సాయుధ దళాల లోని సీనియర్ నాయకులు కూడా ఈ సమావేశం లో పాలుపంచుకొని, భారతీయ సాయుధ దళాల భావి నేతల ను తీర్చిదిద్దడం లో అనుసరించవలసిన రక్షణ వ్యూహాల క్రమాన్ని నిర్ధారించడం సీనియర్ నాయకులు పుణె లోని ఎమ్ఐఎల్ఐటి లో గుమికూడి, భవిష్యత్తు కాలాని కి తగ్గట్లుగా దళాల ను నిర్మించడం అనే వ్యూహాన్ని ఖరారు చేయడం తో పాటు సంస్థల లోని ఉ త్తమమైన అభ్యాసాల ను మరియు వారి వారి అంతర్ దృష్టుల ను పరస్పరం వెల్లడి చేసుకొన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైనటువంటి కార్యక్రమం ప్రపంచ నవాళ్ళు సరిక్రొత్త రూపాల ను దాల్చుతున్న నేపథ్యం లో భారతీయ సాయుధ దళాలు నిరంతర మెరుగుదల, నూతన పద్ధతుల అనుసరణ మరియు సహకార ధోరణి పట్ల నిబద్ధత ను కలిగివుండాలి అని స్పష్టం చేసింది.

సాయుధ దళాల లో రాబోయే నాయకుల కు శిక్షణ ఇవ్వడం లో సరిక్రొత్త సాంకేతికతల ను అక్కున చేర్చుకోవడం లో, నూతన అంశాల ను నేర్చుకోవడం లో ముందుండాలి అనే అంశం పై విస్తృతమైన చర్చ ను జరిపేందుకు ఈ సమావేశం కమాండెంట్ లకు మరియు ఎఎఫ్టిఐ లకు చెందిన విధాన నిర్ణేతల కు ఒక వేదిక గా మారింది.

సమావేశం కొనసాగిన క్రమం లో వ్యూహాత్మకం గా కఠిన స్థితి ని ఎదుర్కొని నిలబడడం, సాంకేతికత పరం గా పురోగమించడం, మానవ వనరుల అభివృద్ధి, వివిధ బలగాల మధ్య సంయుక్త ప్రయాస లు వంటి కీలకమైన విషయాల పైన విస్తృత చర్చ జరిగింది; ఎఎఫ్టిఐ లలో ప్రపంచ శ్రేణి శిక్షణ కు హూచీ పడేందుకు ఆయా సంస్థ ల యొక్క ఉత్తమ అభ్యాసాల ను పరస్పరం వినియోగించుకోవాలని, నూతన ఆవిష్కరణ , సాంకేతిక పురోగతి ల అందదండల ను అందుకోవాలని కూడా చర్చించడమైంది.

దేశం సుస్థిరంగా ఉండాలంటే బీజేపీతోనే సాధ్యం

– మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

సికింద్రాబాద్ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: దేశంలో మరోసారి నరేంద్రమోదీయే ప్రధాని అవుతారని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జేజేనగర్‌లోని మహాభోది ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తమిళుల ఆత్మీయ సమావేశంలో అయన మాట్లాడారు. మోదీ హయాంలో దేశంలో మోడరన్ రైల్వే స్టేషన్లు నిర్మాణం, రైల్వే స్టేషన్లు విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దేశంలో పేదల కోసం 12 కోట్ల టాయిలెట్లు కట్టించారన్నారు. జీఎస్టీని అమలు చేసిన గొప్ప నాయకుడు మోదీ అని ఆయన కొనియాడారు. దేశంలో టెర్రరిజంను అణచివేసి శాంతి నెలకొల్పిన ఘనత బీజేపీ(ఏఖ) ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం అంటే అభివృద్ధే కాదని, ప్రజల విశ్వాసాలను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దాదాపు ఐదు వందల ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న రామ మందిరాన్ని నిర్మించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 5వ స్థానంలోకి తెచ్చిన ఘనత మోదీకి చెందుతుందని ఈటల చెప్పారు.దేశం సుస్థిరంగా ఉండాలన్నా, మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడాలన్నా దేశంలో బీజేపీతోనే సాధ్యమన్నారు. అల్వాల్ ప్రాంతంలో ఫ్లై ఓవర్లు నిర్మాణం, పేదల ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడతానని, ఎల్లప్పుడు అందరికీ అందుబాటులో ఉంటానని, ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఈటల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కొయంబత్తూరు ఎమ్మెల్యే, జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వాసతి శ్రీనివాసన్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణబాబు, నాయకులు గోపు రమణారెడ్డి, రమేష్ గౌడ్, ధనలక్ష్మి, రవీందర్‌రెడ్డి, ప్రసన్న, కన్నా భిరాన్ ఇతర నాయకులు, స్థానికులు, తమిళ కుటుంబాలు పాల్గొన్నాయి.

కాంగ్రెస్ లీగల్ సెల్‌లోకి సింగం

ఖమ్మం, మే 9 :(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది సింగం జనార్ధన్ గురువారం కరీంనగర్ లోని కాంగ్రెస్ లీగల్ సెల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కండువా కప్పి కాంగ్రెస్ లీగల్ సెల్ లోకి ఆహ్వానించారు. అనంతరం చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ... న్యాయవాదుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ లీగల్ పనిచేస్తుందని, 41ఏ సిఆర్పిసి చట్ట సవరణకై కృషి చేస్తానని, న్యాయ వాదులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డ్స్ మంజూరు కై కృషి చేస్తానని, జూనియర్ న్యాయవాదులకు కాంగ్రెస్ లీగల్ సెల్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలి..

–ఎన్నికల నిర్వహణలో పీవోలు, ఏపీఓల పాత్ర కీలకం

–జిల్లా ఎన్నికల అధికారి మనజిర్ జిలానీ సమూన్

శ్రీకాకుళం, మే 9: ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలని, ఎన్నికల నిర్వహణలో పీవోలు, ఏపీఓలు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.మనజిర్ జిలానీ సమూన్ పీవోలు, ఏపీఓలను దిశా నిర్దేశం చేయాలని ఆర్.ఓలకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నుండి ఆయన ఎనిమిది నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలో చేపడుతున్న పనులపై ఆరాతీశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులపై ఉందన్నారు. పీఓలు, ఏపీఓలు చేపడుతున్న పనులపై ఆర్.ఓలు ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తొలుత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై మాదిరి పోలింగ్ ఎలా నిర్వహించాలో స్వయంగా వారి చేతుల మీదుగా తెలుసుకోవాలన్నారు. మాదిరి పోలింగ్ చేశాక ఆ స్లిప్పులను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనంతరం సిఆర్సి(క్లోజ్ రిజల్ట్ క్లియర్) తప్పనిసరిగా చేసిన తర్వాతనే సాధారణ పోలింగ్ మొదలు పెట్టాలన్నారు. పోలింగ్ జరిగే సమయంలో ఈవీఎంలు మొరాయిస్తే ఏమి చేయాలో ప్రతి ఒక్క పీఓ, ఏపీఓకు తెలియాల్సి ఉందన్నారు.

ఈవీఎంలో ఒక ఓటు పడిన తర్వాత ఏదైనా సమస్య తలెత్తితే రెండో ఈవీఎంను వినియోగించాలని పోలింగ్ పూర్తయిన పిదప మొదటి ఈవీఎంతో పాటు రెండో ఈవీఎంను కూడా రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాల్సిన బాధ్యత పీఓపై ఉందన్నారు. పోలింగ్ జరిగే సమయంలో అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే ఆ విషయం వెంటనే సంబంధిత సెక్టోరల్ అధికారికి, ఏఆర్ఓకు, రిటర్నింగ్ అధికారికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో నియోజకవర్గాల ఆర్వోలు నూరుల్ ఖమర్, భరత్ నాయక్, సి.హెచ్ రంగయ్య, లక్ష్మణ మూర్తి, రామ్మోహన్, సుదర్శన్ దొర, అప్పారావు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి

–కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందామని పిలుపు.

–తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు చైర్మన్ చెరుకు రామచందర్.

సంగారెడ్డి మే 09 (నేటి నిజం ప్రతినిది) తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు చైర్మన్ చెరుకు రామచందర్ జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గురువారం నాడు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మధుకు మాల సంఘాల జేఏసీ తరఫున సంపూర్ణమైన మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజుల్లోనే పథకాలను ప్రారంభించారని కొనియాడారు. 100 రోజులలోనే పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓ బి సి వర్గాల అభివృద్ధి కోసం, సామాజిక న్యాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ దేశానికి ఇచ్చిన రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ఓట్లు వేయాలని కోరారు మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ ఓ బి సి ఎకనామికల్ గా వెనుకబడి ఉన్న ప్రతి ఒక్కరిని కోరారు. మాల సంఘాలన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరకు రామ్ చందర్, వైస్ చైర్మన్ యాదయ్య, ఎస్ నాను, తాలూకా అనిల్, దాసరి భాస్కర్, ప్రభు సాయి, నితిన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- ఉదయం 7 నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ నిర్వహణ.

- పోలింగ్‌కి 48 గంటల ముందు నుండే 144 సెక్షన్ అమలు.

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి మే 9 (నేటి నిజం ప్రతినిధి):– సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పాల్గొన్నారు.

వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యడం జరిగిందని అన్నారు. అధికారులు ఉదయం 7 నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ నిర్వహిస్తారని చెప్పారు.

ప్రతి ఓటర్ ఖచ్చితంగా తమ ఏదయినా ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డును వెంట తీసుకొని తమ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పకుండా ఓటు వేయాలని ప్రజలకు కోరారు.

ఓటర్లకు, సిబ్బందికి అవసరమయిన అన్ని వసతులు కల్పించాం అని అన్నారు.

ప్రతి బూత్ లో వెబ్ కాస్టింగ్ ,ఎన్నికల విధుల్లో వున్న అధికారులు రేపటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని తెలిపారు.పోలింగ్ కి 48 గంటల ముందునుంచి జిల్లాలో 144 సెక్షన్ అమలులో వుంటుంది అని తెలియచేశారు.

ప్రచారాలు, మీటింగ్ లు ఈ సమయంలో నిషేధం అని అన్నారు. సి విజిల్ యాప్ లేదా 1950 నంబర్ కి కాల్ చేసి ఏవయినా పిర్యాదులు వుంటే తెలియచెయ్యవచ్చు అని అన్నారు.

ప్రజలను ఎవ్వరైనా ప్రలోభాలకు గురిచేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రత్యేక బలగాలతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నాం అని అన్నారు.

2 కోట్ల 97 లక్షల నగదు, 3 లక్షల 51 వేల లీటర్ల మద్యాన్ని, 44.5 గ్రాముల బంగారాన్ని ఇప్పటివరకు అధికారులు సీజ్ చేశారు అని చెప్పారు.

జిల్లాలో ఈ నెల 13 తేదిన జరిగే ఎలక్షన్లలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్ తెలియజేశారు.

భారతదేశంలో ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం గూగుల్ వాలెట్‌ను ప్రారంభం

న్యూఢిల్లీ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : టెక్ కంపెనీ గూగుల్ భారతదేశంలో ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం ప్రైవేట్ డిజిటల్ వాలెట్‌ను ప్రారంభించింది. 'గూగుల్ వ్యాలెట్' చెల్లింపుల నిర్వహణ చేపట్టదు, అయితే 'గూగుల్ పే' తన సేవలను కొనసాగిస్తుంది. గూగుల్ వ్యాలెట్ యాప్‌లో వినియోగదారులు డెబిట్ కార్డ్‌లు, క్రెడిట్ కార్డ్‌లు, లాయల్టీ కార్డ్‌లు, గిఫ్ట్ కార్డ్‌లు, ఈవెంట్ టిక్కెట్‌లు, పాస్‌లు, ఇతర వస్తువులను నిల్వ చేయవచ్చు, వినియోగించవచ్చు. ఈ యాప్ డబ్బు, ఫైనాన్స్ నిర్వహణలో సహాయపడే గూగుల్ పే యాప్‌కి భిన్నంగా ఉంటుంది.భారతీయ మార్కెట్‌లో తన ఉనికిని పెంచుకోవడానికి గూగుల్ 20కి పైగా బ్రాండ్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. వీటిలో పివిఆర్, ఐనాక్స్, ఎయిర్ ఇండియా, ఫ్లిప్‌కార్ట్,

రోడ్ షో, బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సీతక్క

ఆదిలాబాద్, మే 9 :లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ రోడ్డు షో, బైక్ ర్యాలీలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ? ఈ లోక్ సభ ఎన్నికల్లో ఉద్యమ నాయకురాలు, ఆదివాసి బిడ్డ ఆత్రం సుగుణను గెలిపించాలని ప్రజల తరఫున పార్లమెంట్లో సమస్యలపై గళ్ళమెత్తుతుందన్నారు.

సుగుణ ఉపాధ్యాయురాలుగా పనిచేసినప్పుడు ఆమెపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కేసులు పెట్టిందని, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిందని, ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీర శ్యాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అయూబ్ ఖాన్, రసీదు, కోష్టన్ సభ్యులు అప్రోజ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ చైర్మన్ కుడుమత విశ్వనాథ్, నాయకులు సుద్దాల శ్రీనివాస్ దుక్రే సుభాష్, కోటేష్, రహీం, అబ్బు, హైమద్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు నిధుల విడుదలపై తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

అమరావతి, మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సంక్షేమ పథకాలకు నిధుల విడుదలపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఏప్పుడో జనవరిలో బటన్ నొక్కిన పథకాలకు ఇప్పుడు నిధులు విడుదలపై ఈసీ అభ్యంతరం వ్యక్తం చేసింది. పోలింగ్‌కు రెండు రోజుల ముందు నిధుల విడుదలకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్‌లు దాఖలు చేసింది. ఈరోజు (గురువారం) హైకోర్టులో విచారణ జరుగగా.. ఎన్నికల కమిషన్ ప్రభుత్వం తరపున వాదనలు విన్న హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. అంతకముందు ఎన్నికల కమిషన్ లేవనెత్తిన అభ్యంతరాలకు సమాధానాలు ఇచ్చి, మళ్లీ విజ్ఞప్తి చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. దీంతో ప్రభుత్వ విజ్ఞప్తిపై స్పందించిన ఈసీ ఈరోజు కోర్టు ముందు సమాధానం ఇచ్చింది.జనవరి నుంచి మార్చి 16 వరకు వివిధ పథకాలకు బటన్ నొక్కి, అప్పుడు నిధులు విడుదల చేయకుండా ఎన్నికలకు రెండు రోజుల ముందు నిధులు ఎలా విడుదల చేస్తారని ఈసీ ప్రశ్నించింది. సైలెంట్ పీరియడ్‌లో నిధులు విడుదల చేసేందుకు వీలు లేదని ఈసీ స్పష్టం చేసింది. దీని వల్ల లెవల్ ప్లెయింగ్ ఫీల్డ్ దెబ్బ తింటుందని పేర్కొంది. తాము ఆన్ గోయింగ్ స్కీమ్స్‌కు మాత్రమే నిధులు విడుదల చేస్తున్నామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. నాలుగు రోజుల్లో పోయిందే ముందని ఈనెల14వ తేదీన విడుదల చేసుకోవచ్చని ఎన్నికల కమిషన్ తరపున న్యాయవాది చెప్పారు. గతంలో తాము జూన్ 6 వరకు నిధులు విడుదల చేసేందుకు వీలు లేదని చెప్పినా, తాజాగా మాత్రం పోలింగ్ పూర్తైన తర్వాత విడుదల చేసుకోవచ్చని చెబుతున్నామని ఈసీ న్యాయవాది పేర్కొన్నారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను వ్యతిరేకించిన ఈడీ

న్యూఢిల్లీ, మే 09 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మద్యం కుంభకోణంకు సంబంధించి.. మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. ఆయన ఎన్నికల ప్రచారం చేసే హక్కు.. ప్రాథమికమైనది కాదని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కు కాదు.. న్యాయపరమైన హక్కు కూడా కాదని ఈడీ పేర్కొంది. గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను ఈడీ దాఖలు చేసింది.ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన దాఖలాలు అయితే లేవని ఈడీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. అదీకాక ఆయన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి కూడా కాదని వివరించింది. గతంలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమన్లు తప్పించుకొనేందుకు అరవింద్ కేజ్రీవాల్... ఈ తరహా పద్ధతిని అనుసరించారని తన అఫిడవిట్‌లో ఈడీ గుర్తు చేసింది.ఎన్నికల ప్రచారం కోసం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఏ రాజకీయ నాయకుడు మధ్యంతర బెయిల్ ఇచ్చిన ఘటనలు అయితే లేవని తెలిపింది. గత మూడేళ్లలో చాలా ఎన్నికలు జరిగాయని.. అయితే అరెస్ట్ అయిన ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని అఫిడవిట్‌లో సోదాహరణగా వివరించింది. ఓ వేళ ఎన్నికల ప్రచారం కోసం కేజ్రీవాల్‌కు ప్రత్యేక రాయితీతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అది చట్టం పరిధి దాటినట్లు అవుతుందంది.అనైతిక రాజకీయ నాయకులు ఎన్నికల ముసుగులో దర్యాప్తు నుంచి తప్పించుకొనేందుకు మధ్యంతర బెయిల్ పేరిట ప్రయత్నిస్తారని తన అఫిడవిట్‌లో ఈడీ ఆరోపించింది. ఓ వేళ జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న వ్యక్తులు ఎన్నికల బరిలో నిలిచినా.. వారికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని ఈడీ తన అఫిడవిట్‌లో గుర్తు చేసింది.సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఈడీ, కేజ్రీవాల్ తరఫు న్యాయవాదుల వాదనలను జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విని.. తీర్పును శుక్రవారానికి రిజర్వ్ చేసింది.ఆ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వవద్దంటూ.. సుప్రీంకోర్టులో ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఓ వేళ.. అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అధికారిక విధుల్లో పాల్గొనడం కానీ.. ఫైళ్లపై సంతకాలు కానీ చేయకూడదంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

పని తీరు యొక్క సూచికల ను గురించి చర్చించంతో పాటుగా ఖరారు చేయడం కోసం గనుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన స్టేట్ మైనింగ్ ఇండెక్స్ సంబంధి కార్యశాల లోపాలు పంచుకొన్న 26 రాష్ట్రాలు

న్యూఢిల్లీ, మే 9:గనుల మంత్రిత్వ శాఖ 'స్టేట్ మైనింగ్ ఇండెక్స్' అంశం పై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ – ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ (ఐఐటి–ఐఎస్ఎమ్), ధన్‌బాద్ సహకారం తో ఈ రోజు న దిల్లీ లో ఒక రోజు పాటు కార్యశాల ను విజయవంతం గా నిర్వహించింది. ఈ ఇండెక్స్ ఏదైనా ఒక రాష్ట్రం లో గనుల సంబంధి వ్యాపారాన్ని నిర్వహించడం లో సౌలభ్యానికి దోహదం చేసేటటువంటి వేరు వేరు అంశాల ను గురించిన అవగాహన ఏర్పడడాని కి గనుల రంగం లోని స్టేక్ హోల్డర్స్ కు ఒక సాధనం గా ఉపయోగ పడనుంది.

ఈ వర్క్ శాపునకు గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వి.ఎల్. కాంతా రావు అధ్యక్షత వహించారు. ఆయన తన కీలకోపన్యాసం లో, గనుల రంగం యొక్క అభివృద్ధి ప్రక్రియ లో రాష్ట్రాలు పూనుకొని చేసే ప్రయాసలు సంబంధి విధానాల రూపకల్పన లో సముచితమైన స్థానాన్ని పొందుతాయి అంటూ ఆ ప్రయాసల కు గల ప్రాముఖ్యాన్ని వివరించారు. 'స్టేట్ మైనింగ్ ఇండెక్సు' ను సిద్ధం చేసుకోవడం సహకార పూర్వక సమాఖ్య వాదాన్ని ప్రోత్సహించడం తో పాటు గా రాష్ట్రాల మధ్య పోటీ ని కూడా ప్రోత్సహించ గలుగుతుంది అంటూ ఆయన నొక్కి చెప్పారు. ఈ అభ్యాసం సఫలం కావడం లో రాష్ట్రాల యొక్క క్రియాశీల ప్రాతినిధ్యం ఎంతయినా ముఖ్యం అని ఆయన అన్నారు. గణాంక సమాచారాన్ని సకాలం లో దాఖలు చేయడం ద్వారా డేటా కలెక్షన్ యత్నాల లో రాష్ట్రాలు సాయ పడాలి అంటూ ఆయన అభ్యర్థించారు.

ఈ వర్క్ శాప్ విధాన రూపకర్తలను, అడ్ మినిస్ట్రేటర్ లను, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల ను ఒక చోటు కు తెచ్చింది. ఇండెక్స్ రూపురేఖలు మరియు విధానం లో భాగం కాబోయే సూచికలను మరియు ఉప సూచికల ను గురించి చర్చించి మరి వాటిని ఖరారు చేయడం కోసం ఉద్దేశించిన వర్క్ శాపు లో 26 రాష్ట్రాల ప్రిన్సిపల్ సెక్రట్రీ లు, డైరెక్టర్ లు మరియు ఇతర అధికారులు కూడా పాలుపంచుకొన్నారు. రాష్ట్రాల నుండి అందిన సూచనల ను, సలహాల ను లెక్క లోకి తీసుకొని, స్టేట్ మైనింగ్ ఇండెక్స్ రూపు రేఖల ను ఖాయపరచడం జరుగుతుంది; ఇండెక్స్ ను 2024 జులై లో విడుదల చేయడం జరుగుతుంది. ఈ సూచిక లో వాస్తవ స్థానాల ను ఖాయపరచడం 2025 ఏప్రిల్ లో కొలిక్కి వస్తుంది.

మా మైనారిటీల మద్దతు మీకే..

ఖమ్మం, మే 9 :(నేటినిజం ప్రతినిధి): తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లింల పక్షపాతి అని, ఈసారి ఎన్నికల్లో తమ మద్దతు అంతా కాంగ్రెస్ పార్టీకే అని ముస్లిం మైనారిటీలు ప్రకటించారు. గురువారం తుమ్మలగడ్డ మజీద్ వెనక వీదిలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి మైనార్టీ జిల్లా నాయకులు ఎస్ కె.మియా భాయ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలివచ్చారు. లోక్ సభ అభ్యర్థి రామ సహాయనీ రఘురాం రెడ్డి అక్కడికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అండగా ఉంటామని అభయమిచ్చారు. మియా భాయ్ ఆధ్వర్యంలో..ముస్లిం మత పెద్దలు, యువకులు రఘురానీ రెడ్డిని కలిసి.. భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు.

రఘురాం రెడ్డి గెలుపుకై తనయుడు, కోడల్లు విస్తృతంగా ప్రచారం

– శాలువతో సత్కరించిన కాంగ్రెస్ నేత పరికపల్లి

ఖమ్మం, మే 9 :(నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామంలో ప్రచారంలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూతురు, రఘురాం రెడ్డి కుమారుడు, సినీహీరో విక్టరీ వెంకటేష్ కూతురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జున్ రెడ్డి మాట్లాడుతూ...అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పేదల పక్షాన నిలబడే పార్టీ ఒకే ఒక పార్టీ అది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. అనంతరం వెంకటేష్ కూతురు మాట్లాడుతూ...మామయ్య అందరివాడని పెదల కష్ట సుఖాలు తెలిసినవాడని అందరు హస్తం గుర్తుపై ఓటు వెయాలని కోరారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి తనయ మాట్లాడుతూ...నాన్నలా మీ అందరినీ అభిమానించి ఆదరించి కుటుంబ సభ్యులుగా చూసుకుంటారని కాంగ్రెస్ కు ఓటు వేయాలని ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని బారీ మెజారీటీతో గెలిపించాలన్నారు. అనంతరం జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ...ఖమ్మం కాంగ్రెస్ కంచుకోటని రఘురాం రెడ్డి 2లక్షల పైన మెజారిటీతో గెలుస్తారని తమ ధీమా వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్, బిజెపిలు రెండు తోడు దొంగలని వారిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. పెద్దమునగాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోల శ్రీను, దాసరి వీరబాబు, మరికంటి ఎల్లయ్య, సీపీఐ నాయకులు పిట్టల రాంబాబు, కవిడ వెంకన్న, చింతల మల్లయ్య, తలారి చందు, బాలరాజు, కవిడ కృష్ణ, పల్లికంటి నరేష్, కిరణ్, అర్జున్, గ్రామ ప్రజలు, తదితరులున్నారు.

శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

హన్మకొండ, మే 9 : (నేటినిజం ప్రతినిధి)చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో భక్తుల పాలిట కోరిన కోర్కెలకు కొంగు బంగారమగుచూ పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో మే 10వ తేది నుండి మే 20వ తేది వరకు పది రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరిగినది.

ఈ రోజు కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి పూజ, పుణ్యహవాచనం, నాంది, ఇడాహ వాచనం, బ్రహ్మకూర్చ హెమం, పంచగవ్య ప్రాశన, ఋత్విగ్వరణం, మధుపర్కవిధి జరిపి వాస్తుయాగం, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, ధ్వజాధివాస కార్యక్రమాలు నిర్వహించి ఉదయం గణపతి సేవను, సాయంకాలం శ్రీ సుబ్రహ్మణ్య సేవ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. అనంతరం వ్రతినరబంధం, ఉదకశాంతి నిర్వహించి రక్షోఘ్న హే?మం అనంతరం బ్రహ్మోత్సవ అంకురార్పణ జరిపి సాయంత్రాన పూజ నిర్వహించడంతో ఈ రోజు కార్యక్రమం పూర్తయింది. ఈ రోజు అంకురార్పణ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. పూజా కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం సభ్యులు వందలాదిగా పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య నేతృత్వంలో మేళతాళాలతో పట్టుచీంలు, పూజాద్రవ్యాలు అమ్మవారికి సమర్పించి పూజాదికములు నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం ప్రముఖులలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, కనుకుంట్ల రవికుమార్, బక్కి రాజ్ కుమార్, పెరుకారి శ్రీధర్, బండి కుమారస్వామి, పాటి శ్రీనివాస్,పూజారి సత్యనారాయణ, మందాటి మనోజ్, మాడిశెట్టి వరుణ్, చందు, సుంకరి రాఘవేందర్, వేణుగోపాల్, పరమేశ్వర్, మధుసూదన్, ఓగిలిశెట్టి అనిల్ కుమార్, బండి రమేష్, దామరశెట్టి ఉత్తరయ్య, పెండాల్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హైదరాబాద్, మే 9 : మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ కొత్తపేట డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించాలన్నారు.

గత ఎన్నికల్లో బూటకపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. మార్పు పేరుతో వచ్చిన కాంగ్రెస్‌ను కాదని ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని చెప్పారు.. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, డివిజన్ నాయకులు రాహుల్‌గౌడ్, మహిళా వర్కింగ్ ప్రసిడెంట్ విజయ గౌడ్, మాజీ అధ్యక్షుడు రాగిరి ఉదయ్ గౌడ్, మహేష్ రెడ్డి, గుండుమల్ల పాండుగౌడ్, ప్రవీణ్ గౌడ్, మల్లెపాక యాదగిరి, రూపా సింగ్, పద్మ, సునిలారెడ్డి, నిఖిల్ గౌడ్, ఆర్. కన్నయ్య ముదిరాజ్, నగేష్, ఇటిక్యాల యాదగిరి, యాసిన్, రమావత్ దీప్‌లాల్, కంఠం శ్రీనివాస్, బాలా నర్సింహా, రామకృష్ణ, శ్రీనివాస్, యు. రాజు, తాళ్ల శ్రీశైలం గౌడ్, జోగు కృష్ణ, బాలాజీ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఓట్ల దెబ్బకు వైసీపీ ఫ్యాన్ రెక్కలు ముక్కలవడం ఖాయం

–కురుపాంలో ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు

పార్వతీపురం మన్యం, మే 09: ఈ ఎన్నికల్లో వైసీపీపై ఉన్న వ్యతిరేకతను ప్రజలు తమ ఓట్ల రూపంలో చూపిస్తారని.. దెబ్బకు వైసీపీ ఫ్యాన్ రెక్కలు ముక్కలవడం ఖాయం అని చంద్రబాబు అన్నారు. గురువారం నాడు చంద్రబాబు నాయుడు కురుపాంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ప్రసంగించారు. త్వరలోనే రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయని అన్నారు. దళిత, గిరిజన ద్రోహి జగన్ అని విమర్శించారు చంద్రబాబు. ఓటేసిన వారిని కాటేసే రకం జగన్ అని ఘాటైన వ్యాఖ్యలతో విమర్శలు గుప్పించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని విమర్శించారు. 60 శాతం సబ్సిడీతో ట్రైకార్ రుణాలిచ్చేవాళ్లం అని.. ఐదేళ్లలో ఒక్క రూపాయి అయినా జగన్ ఇచ్చారా? అని ప్రశ్నించారు చంద్రబాబు. జగన్ పాలనలో ఏకలవ్య మోడల్ స్కూళ్లను నిర్వీర్యం చేశారని చంద్రబాబు ఆరోపించారు. లేటరైట్ ముసుగులో బాక్సైట్‌ను దోచుకున్నారని ఆరోపించారు. జీవో నెం.3 ద్వారా స్థానికులకే ఉద్యోగాలిచ్చామని.. కానీ జగన్ వచ్చాక జీవో నెం.3ని రద్దు చేశారని విమర్శించారు. అలాంటి వ్యక్తికి ఓటు వేయకూడదు ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ జీవో నెం.3 తీసుకొస్తామని చంద్రబాబు ప్రకటించారు.

సామాన్యులకే రాజ్యాధికారం రావాలి!

–మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి భారత సుదర్శన్



మేడ్చల్ మే 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్బి);సామాన్యులు తమ ఓట్ల ద్వారా రాజ్యాధికారంలో భాగస్వాములైనప్పుడే సమాజం సమగ్రాభివృద్ధిని సాధిస్తుందని మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి భారత సుదర్శన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గాల్లోని పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు.బొల్లి గూడాసూరజ్ నగర్ కాలని కి చెందిన పద్మశాలి సంఘం ప్రదాన కార్యదర్శి దేవేందర్ కలిసి పద్మశాలిల మద్దతును కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చట్టసభల్లో సామాన్యులకు అధికారం అందకుండా పోవడం బాధాకరమన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలు ఎప్పటికీ సమస్యలుగానే మిగిలిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజిగిరిలో మన సమస్యలు పరిష్కరించబడాలంటే మన ఓటును 'గాజులు' గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి: సిపిఐ

ఖమ్మం, మే 9 :(నేటినిజం ప్రతినిధి): గుదిమళ్ల వద్ద ఎటిలో పడి మృతి చెందిన పిల్లల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ విజ్ఞప్తి చేసింది. గురువారం ఈతకు వెళ్లి మృతి చెందిన లోకేష్, హరీష్, గణేష్ మృతదేహాలను సిపిఐ నాయకులు బాగం హేమంత రావు, పోటు ప్రసాద్, ఎస్ కె.జానిమియా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మృతుల కుటుంబాలను ఓదార్చారు. లోకేష్, హరీష్ ల తల్లిదండ్రులు ఆముదాల చిరంజీవి, లక్ష్మి సిపిఐ నేతలను చూసి బోరున విలపించారు. చిరంజీవి ఆటో డ్రైవర్ గా ఏఐటియుసిలో చురుకైన కార్యకర్తగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ... చిరంజీవి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబమని అలాగే గణేష్ తల్లి బానోత్ కళావతి భర్త మృతి చెందిన కాయ కష్టం చేస్తూ కుమారున్ని చదివించుకుంటుందని అతనిపై ఆశలు పెంచుకుందని ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం అదుకోవాలన్నారు. ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలు, బంధువుల రోదనలతో ఆసుపత్రి మారుమ్రోగింది..

నగిరి నియోజకవర్గాన్ని దోచేసిన మంత్రి రోజా: సీపీఐ నేత నారాయణ

తిరుపతి మే 9 (ఎక్స్ ప్రెస్ స్నెవ్ స్);: నగిరి నియోజకవర్గాన్ని దోచేసిన మంత్రి రోజా ను ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు సీపీఐ జాతీయ నేత నారాయణ పిలుపునిచ్చారు. ఇవాళ తిరుపతిలో నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. నగిరిలో రోజా ఊళ్లకు ఊళ్లే దోచేసిందన్నారు. ఇష్టారాజ్యంగా ఇసుక, మట్టి, గ్రావెల్ అక్రమ రవాణాతో నగిరి నియోజకవర్గాన్ని పూర్తిగా దోచేసిందని అన్నారు. నగిరిలో మంత్రి రోజా పాలనలో దౌర్జన్యాలు, అరాచకాలు, అవినీతి ఎక్కువైందన్నారు. రాజకీయ కక్ష సాధింపులు పరాకాష్ఠకు చేరాయన్నారు. ఇకపై నగిరి ప్రజలకు మంత్రి రోజాని భరించే శక్తి లేదన్నారు. పవిత్రంగా జరిగే గంగమ్మ జాతరలో చివరి రోజైన గంగమ్మను ఏ విధంగా అయితే ఊరి బయట వేస్తామో.. అదేవిధంగా మంత్రి రోజాని ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని నగిరి ప్రజలను నారాయణ పిలుపునిచ్చారు.

ముస్లిం అభ్యున్నతికి పాటుపడే పార్టీ బీజేపీ మాత్రమే

-బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా వెల్లడి

కరీంనగర్, మే 9 : (నేటినిజం ప్రతినిధి) ఈ దేశంలో ఓటు బ్యాంకుతో

సంబంధం లేకుండా ముస్లింల అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా అన్నారు. ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, రాష్ట్ర ,జిల్లా మైనార్టీ మోర్చా నాయకులతో కలిసి అఫ్సర్ పాషా మాట్లాడుతూ.. "ఎలక్షన్ వచ్చినప్పుడే కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలకు మైనార్టీలు గుర్తొస్తారు. కొందరు మైనారిటీ నాయకులు, అమ్ముడు పోయే సంఘాల నేతలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓటేయాలని చెబుతున్నారు. ప్రజాస్వామ్యం హరించే హక్కు ఎవరికీ లేదు. ఎస్సీ ల కంటే మైనార్టీలు చాలా వెనకబడి ఉన్నారు. నయా రోషిణి, నయి మంజిల్ , ఉస్తాద్, హున్నార్ హాట్ కి చెందిన చేతివృత్తుల కోసం ఎగ్జిబిషన్ స్టాల్స్ కేంద్రం అనేక చోట్ల ఏర్పాటు చేస్తోంది. ఓటు బ్యాంకుతో సంబంధం లేకుండా బీజేపీ మాత్రమే ముస్లింల అభ్యున్నతి కోసం కృషి చేసే పార్టీ.'' అని తెలిపారు. ముస్లింల నైపుణ్యం కోసం స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ తో ఉపాధి కల్పించే విధంగా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేంద్రం నుంచి వచ్చే 82 స్కీమ్ లను ముస్లింలకు అందకుండా ఇక్కడి కొన్ని ముస్లిం సంఘాల నేతలు అడ్డుపడుతున్నారన్నారు. యూపీ లో గుండా రాజ్యం పోయి యోగి రాజ్యం వచ్చిందన్నారు.. యూనిఫాం సివిల్ కోడ్ ను రాజకీయ స్వార్థం కోసం ఇతర పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ముస్లిం మహిళల శ్రేయస్సు కోసం త్రిపుల్ తలాఖ్ తీసుకొచ్చిన మహనీయుడు ప్రధాని మోదీ అని, ప్రపంచ వ్యాప్తంగా భారత్ లో మాత్రమే త్రిపుల్ తలాఖ్ చట్టం ఉందని అన్నారు. కాశ్మీర్ ఈరోజు ప్రశాంతంగా ఉండటానికి కారణం మోదీయేనన్నారు. కాశ్మీర్ స్వయం సమృద్ధిగా ఉండటానికి ఆర్టికల్ 370 ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కేంద్రం నిధులతోనే కరీంనగర్ పట్టణంలోని ముస్లిం బస్తీలు అభివృద్ధి చెందాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముస్లిం భూమిని కబ్జా చేయడంతోపాటు రేకుర్తి లో ఇళ్లను పడగొట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్, కమ్యూనల్. సామాజికంగా వెనుకబడిన ముస్లిం ల కోసం పస్మంద స్కీమ్ ను మోదీ తీసుకొచ్చారని, యూపీలో అత్యధికాం మైనారిటీలున్న రాంపూర్ లో బీజేపీ గెలవడానికి కారణం ఈ స్కీమ్ మాత్రమేనన్నారు. మత చాందస వాదుల ట్రాప్ లో పడి ముస్లింలు మోసపోవద్దని కోరారు.

నిరుద్యోగంపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, మే 9: దేశంలో పెరుగుతున్న నిరుద్యోగంపై విపక్షాలు, విధాన నిర్ణేతల నుంచి మేధావుల వరకూ ఆందోళన వ్యక్తం చేస్తుంటే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రం నిరుద్యోగ సమస్యపై భిన్నంగా స్పందించారు. యువత ఉద్యోగాలు లేక సతమతమవుతుంటే ఆర్థిక మంత్రి మాత్రం అంతా బాగానే ఉందని చెబుతున్నారు.

గత పదేండ్లలో ప్రధాని నరేంద్ర మోదీ పది లక్షల మందికి రోజ్‌గార్ మేళా ద్వారా నియామక పత్రాలు అందచేయలేదా అని ఆమె ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మలా సీతారామన్ గురువారం జార్ఖండ్‌లో విలేకరులతో మాట్లాడారు.

పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వారా తమ వ్యాపారాలకు రుణం తీసుకుని తమ కాళ్ల మీద తాము నిలబడలేదా అని నిలదీశారు. ఇవాళ దేశంలో పలు సోలార్ పార్క్‌లు వచ్చాయని, వీటిలో పెద్దసంఖ్యలో యువత ఉపాధి పొందుతోందని ఆమె వివరించారు.

పోరాట యోధుడు బండి సంజయ్‌కే మా మద్దతు

-బండి సంజయ్ కు మద్దతు ప్రకటించిన మున్నూరు కాపు రాష్ట్ర సంఘం

కరీంనగర్, మే 9 : (నేటినిజం ప్రతినిధి) పోరాట యోధుడు బీజేపీ కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షఉలు పొన్నూరు వినోద్ కుమార్, మనికొండ రమేశ్ ప్రకటించారు. కష్టాల్లో ఉన్నవాళ్లకు నిరంతరం అండగా ఉంటూ పిలిస్తే నాయకుడు బండి సంజయ్ అని పేర్కొన్నరు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మీడియాతో మాట్లాడారు. తొలుత వెంకటేశ్వర్లు స్పందిస్తూ 'రాష్ట్రంలో 23 శాతం జనాభా మున్నూరు కాపులు అన్ని రంగాల్లో వెనకబడిన ఉన్నారని, రాజకీయంగా కాపులకు ఎప్పుడు అన్యాయమే జరుగుతుందన్నారు. మున్నూరు కాపులుసహా అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకునే నేత సంజయ్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ కి పూర్వ వైభవం రావాలంటే సంజయ్ గారికి పార్టీ అధిష్టానం తగిన పదవి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పొన్నూరు వినోద్ కుమార్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ....బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బండి సంజయ్ కి తమ సంఘం తరఫున పూర్తి మద్దతూ ప్రకటిస్తున్నామన్నారు. బీజేపీ పార్టీని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లిన వ్యక్తి బండి సంజయ్ అని, రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. పాత బస్తీ చార్మినార్ భాగ్య లక్ష్మి నుంచి శంఖం పూరించిన అభినవ శివాజీ బండి సంజయ్ ని, జీహెచ్ఎంసీ లో 48 మంది బీజేపీ కార్పొరేటర్లు గెలవడంలో బండి సంజయ్ చేసిన కృషి అనన్య సామాన్యమన్నారు. ప్రజల కోసం నిత్యం తపించే బండి సంజయ్ ని ఎంపిగా గెలిపించాలని మున్నూరు కాపు సభ్యులతో పాటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరారు. బండి సంజయ్ ను గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

వెలిచాల రాజేంద్ర రావుకు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యా సంఘం మద్దతు

-ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు

కరీంనగర్, మే 9 : (నేటినిజం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల్లో



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు భేషరతుగా మద్దతు ఇస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు ప్రకటించారు.

గురువారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తమ సంఘం ఈ మేరకు తీర్మానిం చినట్లు చెప్పారు. అందులో భాగంగానే కరీంనగర్ లోకసభ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుఇస్తున్నామని వెల్లడించారు. అలాగే అన్ని నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రభుత్వాలు విశ్వకర్మలను తమ ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయే తప్ప సంక్షేమానికి పాటుపడలేదని విమర్శించారు.

అటవీ శాఖ ద్వారా సామిల్ నిర్వాహకులకు ఎదురవు తున్న ఇబ్బందులను తొలగించేం దుకు, విద్యుత్ తారీఫ్ రేట్లు తగ్గించేందుకు కాంగ్రెస్ హయాంలో కృషి జరిగిందని ఆయన గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని,బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నకాలంలో తమను ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. అందుకే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా పని చేసి ఆ పార్టీని అడ్రస్ లేకుండా చేయడంలో మా వంతు పాత్ర పోషించామన్నారు. అదే విధంగా ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావును గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మేమందరం కలిసికట్టుగా పని చేస్తున్నామని రాజు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం మండల ఫోరం అధ్యక్షుడు మయోజుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చెల్లోజు సత్యనారాయణ,

కొత్తపల్లి శాఖ అధ్యక్షుడు కొత్తూరు హన్మంతాచారి, గంగాధర శాఖ అధ్యక్షుడు రవీంద్ర చారి,రామడుగు శాఖ అధ్యక్షుడు జూపాక ఆంజనేయులు, గన్నేరువరం సత్యనారాయణ, శంకరపట్నం శాఖ అధ్యక్షుడు సదానందం, డీసీసీ ఉపాధ్యక్షుడు మడుపు మోహనాచారి.వరహాల చారి, వంగల విద్యాసాగర్, గొల్లపల్లి సదానందచారి, బుచ్చయ్య, రవి,అశోక్ రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పవన్ కల్యాణ్ విజయం ఆకాంక్షిస్తూ ట్వీట్

అమరావతి, మే 9 :ఆంధ్రప్రదేశ్‌లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కు సినీస్టార్ల నుంచి మద్దతు పెరుగుతుంది. మరో మూడు రోజుల్లో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున ఒక్కొక్కరూ పవన్‌కు సంఘీభావం తెలుపుతున్నారు. తాజాగా అల్లు అర్జున్ పవన్‌కల్యాణ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ట్వీట్‌చేశారు. ఎన్నికల ప్రయాణంలో మీరు విజయం సాధించాలి . మీరు ఎంచుకున్న మార్గం చూసి నేనెప్పుడు గర్వపడతాను. ప్రజాసేవకు అంకితమవ్వాలన్న మీ నిర్ణయం గర్వకారణమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుడిగా నా ప్రేమ, మద్దతు మీకు ఎప్పుడూ ఉంటాయి. మీ ఆకాంక్ష లన్నీ నెరవేరాలని ఆకాంక్షిస్తున్నాను అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. పవన్‌కల్యాణ్ పిఠాపురం నుంచి జనసేన అభ్యర్థిగా అసెంబ్లీకి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పవన్‌కల్యాణ్‌కు జబర్దస్ టీం, వరుణ్‌తేజ్ ప్రచారంలో పాల్గొనగా నాని తదితరులు మద్దతు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలని రవీందర్ రావును ఎంపీగా గెలిపించాలి

-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

-బైపాస్ రోడ్డులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

రాజన్న సిరిసిల్ల, మే 9:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో బైపాస్ రోడ్డు కూరగాయల

మార్కెట్ లో ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు మద్దతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

చేతు గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రవీందర్ రావును గెలిపించాలని కోరారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే కులగణన చేపట్టి అట్టడుగు వర్గాలకు ఉన్నత స్థానం కల్పించే విధంగా, మహిళల రిజర్వేషన్ 50 శాతం పెంచే విధంగా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి లక్ష రూపాయలు ఇచ్చే విధానం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, చిలక రమేష్, కౌన్సిలర్లు బింగి మహేష్, ఇప్పపూల అజయ్, పులి రాంబాబు, కూర దేవయ్య, రాజు వనపర్తి, శంకర్, ముంజ మునేందర్, ఫిరోజ్ పాషా తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద ఏర్పడింది

-పార్లమెంట్ అభివృద్ధికి నిధులు అడగని అసమర్థుడు బండి

-బీఆరెస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను గెలిపించాలి

- బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

రాజన్న సిరిసిల్ల, మే 9:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సాధించిన

ఓట్లు ఈ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థికి కూడా రావాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలలో 72 వేల ఓట్లు సాధించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థికి కూడా ఇదే స్థాయిలో ఓట్లు తీసుకువచ్చి నిజమైన కాంగ్రెస్ పార్టీ సైనికుడని నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ బిజెపి ఒకటయ్యారు అనేది పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం వచ్చే ఓట్ల ద్వారా తేలిపోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద ఏర్పడిందని 6 గ్యారంటీలు అమలు చేయడం వల్ల విఫలం కాగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని చెప్పారు. ఉద్దేశ పథకాలు గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేసి చేతులు దులుపు కో గా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలు మరోసారి తప్పు తెలుసుకున్నామని పశ్చాత్తాప పడుతున్నారని చెప్పారు. రైతులకు కరెంటు నీళ్లు ఇవ్వకపోగా రైతు భరోసా అమలు కావడం లేదని కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు మాత్రమే అమలు అవుతుందని చెప్పారు. ఇంతకాలం ఆపి మళ్లీ ఇప్పుడు రైతుబంధు వేశాడని చెప్పారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వేస్తామన్నప్పుడు అభ్యంతరం తెలిపిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎన్నికల సమయంలో ఇచ్చి వాళ్ళ దాంట్లో నుంచే ఒకరి ద్వారా ఫిర్యాదు చేయించి మళ్లీ ఆపించాడని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలోని జిల్లాలను పార్లమెంటరీ నియోజకవర్గాలుగా కుదించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కమిటీ వేశానని చెప్తున్నారని కొట్లాడి సాధించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఆది శ్రీనివాస కట్టుబడి ఉన్నాడా ప్రజలకు తెలిపాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 రుణమాఫీ కూడా ఉత్తముచటేనని విమర్శించారు. ఇక దక్షిణ భారతదేశంలో ఆదాయాన్ని ఉత్తర భారత దేశంలో ఖర్చు పెడుతున్న ప్రధాని మోదీ మొదటి నుండి దక్షిణ భారతదేశ మీద వివక్షతే చూపుతున్నారన్నారు. దక్షిణ కాశీ రాజన్న ఆలయాన్ని సందర్శించి స్వామివారి దర్శించుకున్న మోడీ అభివృద్ధికి మాత్రం ఒక రూపాయి కేటాయించకపోవడమే ఎందుకు నిదర్శనం అన్నారు. ప్రధాని హోదాలో మోడీ వస్తే కనీసం అభివృద్ధికి నిధులు అడిగే సమర్థత లేని అసమర్థుడు బండి సంజయ్ అని విమర్శించారు. మోడీ ప్రభుత్వంలో ఎంపీగా పనిచేసిన బోయినపల్లి వినోద్ కుమార్ జిల్లాకు అనేక అభివృద్ధి నిధులు సాధించిన విద్యావేత్తగా మరోసారి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ ను గెలిపించుకుందామని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలతో పాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అభివృద్ధి పరిధిలోని సమస్యల గళం విప్పే నాయకుడు వినోద్ కుమార్ అని ప్రతి ఒక్కరూ వినోద్ సమస్యల గళం విప్పే నాయకుడు వినోద్ కుమార్ అని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈనెల 10వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో ఉన్నందున పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. పదో తరగతికి రెండో పేపర్ లేదని,

పదో తరగతిలో మొదటి పేపర్ ఆది శ్రీనివాస్ పాస్ అయినట్లుగానే రెండవ పేపర్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు గెలిపించాలని వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను చల్మెడ లక్ష్మీనరసింహారావు తిప్పి కొట్టారు. రెండు సంవత్సరాల క్రితమే పదవ తరగతి పేపర్లను ఒకటికి కుదించారని చెబుతూ ఒకటి మాత్రమే పాసయ్యారని మరొకటి మీకు అవకాశం లేదని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతికుమార్, కౌన్సిలర్లు నిమ్మశేట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేశ్, నాయకులు ఏశ తిరుపతి, గడ్డం హనుమాన్లు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రామతీర్థపు రాజు, పైడి శ్రీనివాస్, కొండ కనుకయ్య, కమలాకర్ రెడ్డి, ప్రేమ్ చారి, అప్రొజ్, భాస్కర్, సందీప్ తదితరులు ఉన్నారు.

కోమటిరెడ్డి పరాన్నజీవి.. తనను విమర్శించే అర్హత లేదు- జగదీష్ రెడ్డి

హైదరాబాద్, మే 9 :కోమటిరెడ్డి ఓ పరాన్నజీవి అని, తన గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ... కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డిలను ఓడించాసని ఎప్పుడైనా చెప్పానా ? అలాంటి పోజులు కొట్టే అలవాటు తనకు లేదని జగదీశ్ రెడ్డి అన్నారు. మోడీ రేవంత్ ఇద్దరూ ఒకటే అన్నారు. పదేళ్లలో కేసీఆర్ అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేశారని తెలిపారు. బీఆర్ఎస్, కేసీఆర్‌ను బద్నాం చేయాలని, పార్టీని బలహీనం చేయాలని లేని కేసులతో బెదిరించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

ఫోన్ టాపింగ్, కాళేశ్వరంపై కావాలని కథనాలు రాయిస్తున్నారని సీరియస్ అయ్యారు. రాష్ట్రంలో కరువు లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత రాకుండా, హామీలు, కరువు, రైతు సమస్యలు, మంచినీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు బయటకు రావద్దని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలంతా కేసీఆర్ వెంటే ఉన్నారని.. 16 సీట్లలో టిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కృష్ణ, గోదావరి జలాల్లో వాటా దక్కాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

ఈసారి బీఆరెస్ ఓట్ల శాతం పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఓటమికి భయపడే నేతలను, కార్యకర్తలను పెండింగ్ బిల్లులు, కేసుల పేరిట బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. బిజెపిపై కొట్లాడేది కేసీఆర్, కేజ్రీవాల్, సోరెన్లు మాత్రమే అన్నారు.

తెలంగాణకు చారిత్రక అవసరం బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణను మోడీ అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోను ఇబ్బందులు సృష్టించారని ఆరోపించారు. 16 సీట్లు గెలుస్తామని.. కాంగ్రెస్, బీజేపీ నేతలు చెప్తున్నారన్నారు. చేవెళ్ల, వరంగల్, జహీరాబాద్‌లలో అభ్యర్థులు లేక బీఆర్ఎస్ నేతలను చేర్చుకొని టికెట్లు ఇచ్చారన్నారు.

విద్యుత్ 24 గంటల సరఫరాపై లాగ్ బుక్కులను బయట పెడితే తెలుస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో గెలుపు ఓటములపై తన వంతు పాత్ర ఉంటుందన్నారు. రిజర్వేషన్లు కొనసాగించాలనేదే బిఆర్ ఎస్ నినాదం అన్నారు. బీజేపీ రిజర్వేషన్ల పేరుతో ఒక వర్గాన్ని అణచి వేసే ప్రయత్నం చేస్తోందన్నారు. రేవంత్ వ్యాఖ్యలపై ఈసీ కేసు పెట్టవచ్చన్నారు. ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించవచ్చన్నారు. దేశంలో చట్ట వ్యతిరేక పాలన కొనసాగుతుందని.. శ్రీశైలం నీరు తెలంగాణకు రావద్దని ఎస్ఎల్‌బీసీపై నాడు వైఎస్ఆర్ కుట్ర చేశారని గుర్తు చేశారు.

మోడీవి పేలవమైన మాటలు.. రేవంత్ వేల కోట్ల రూపాయలు ఢిల్లీకి తీసుకెళ్తుంటే ఎందుకు ఆపడం లేదన్నారు. మోడీకి రాహుల్‌కు మధ్య రేవంత్ మధ్యవర్తిత్వం వహిస్తున్నారని బాంబు పేల్చారు. ఫోన్ ట్యాపింగ్ చెత్త వివాదం అని కొట్టిపారేశారు. తనపై రెవెన్యూ యాక్ట్ పెట్టి ఏం చేస్తారని ప్రశ్నించారు.. తనకు అక్రమ ఆస్తులు ఉంటే విచారణ చేసుకోండని సవాల్ విసిరారు. ఏ విచారణకైనా తాను సిద్ధం అని క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ గెలిస్తేనే పార్లమెంట్లో తెలంగాణ హక్కులు సాధ్యమవుతాయన్నారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబిపై వెనక్కి రాష్ట్ర ప్రభుత్వం తగ్గిందన్నారు.

సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి చేసిన పనులేంటో చెప్పాలి

హైదరాబాద్, మే 9 : అభివృద్ధిలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపామని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడఅన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లోకారు గుర్తుకే ఓటు వేసి తనను ఎంపీగా గెలపించాలని కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తార్నాక డివిజన్ మాణికేశ్వరీ నగర్‌లో గురువారం విస్తృతంగా పర్యటించారు.

ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో అయిదు మంది ఎమ్మెల్యేలు ఉన్నామని, పట్టుబట్టి కష్టపడి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందామని అన్నారు. ఈ ఐదేళ్లలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని అన్నారు. ఒకరేమో పార్టీలు మారతారని, మరొకరేమో దేవుళ్ల పేరు చెప్పి రాజకీయాలు చేస్తారని విమర్శించారు. తాము ఏమి చేశామో ఎవరూ చెప్పడం లేదని మండిపడ్డారు. ప్రజలకు అవగాహన వచ్చిందని తెలిపారు.

ఐదేళ్లకు కేంద్రం నుంచి ఎంపీ లాడ్స్ నిధులు రూ.25 కోట్లు వస్తాయని, అవి ఖర్చు పెట్టకపోతే వెనక్కి పోతాయని చెప్పారు. కిషన్‌రెడ్డి అదే చేశారని ఆరోపించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి దానం నాగేందర్ వెళ్తాడని దుయ్యబట్టారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోనే బీఆర్ఎస్ పార్టీకి పెద్ద మెజారిటీ వస్తుందని ఉద్ఘాటించారు.

IN THE COURT OF THE HONORABLE XXVII ADDL CHIEF JUDGE. AT : SECUNDERABAD.
O.P.NO 554 of 2023.
Between;
Reema Devi & Others.
...Petitioners.
AND
Md. Ghouse & Others.
…Respondents.
TO,
R1& 2
1. Mohammed. Gouse
S/o. Azimuddin
R/o. H.No.137,
Faqruddin colony,
Mannakheli, Bidar
Humnabad, Karnataka.
2. Viswanath,
S/o. Saibanna Bastha
R/o. H.No. 68/3,
Shapur Galli, Bidar
Basava Kalyan District,
Karnataka-585 327.
Please take notice that the above petitioners have filed the above O.P. for compensation for the death of Parushuram, in R.T.A. against you and other Respondents. The above case is posted on **15-05-24,** for your appearance at about 10-30 A.M before the above said court. Hence you are hereby called upon to appear before the above said court on the above said time personally or through your counsel. If you are failed to appear the matter will be decided in your absence.
(By the order of the court)
Sri.K.Chandrashekar,
Advocate
Secunderabad.
Ph-9290997676.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.